# దళితసంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యం

### మాదిగ ఆత్మీయ సమ్మేళనంలో బిగాల



నిజామాబాద్,అక్టోబర్26 : మాదిగల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణెశిష్ బిగాల అన్నారు. దళితుల సంక్షేమాన్ని దృష్టి పెట్టుకునే దళితబంధు అమలు చేస్తున్నామని అన్నారు. జనార్ధన్ గార్డెన్స్‌లో నిర్వహించిన మాదిగ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. దళితులు ఆర్థికంగా వృద్ధి సాధించాలని దళితబంధు అమలు చేస్తున్నాం. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలని స్థాపించి దళితులకు నాణ్యమైన విద్యని ఉచితంగా అందిస్తుందని తెలిపారు. విదేశాల్లో చదువుకొనే ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు డా.బి.ఆర్. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ అందజేస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నిజామాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ఇందులో వారిపాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని అన్నారు. నిజామాబాద్ నగరం మరింత అభివృద్ధి చెందలన్నా ,సంక్షేమం పథకాలు అమలు కావాలన్నా కారు గుర్తుకి ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, కార్పొరేటర్లు కంపల్లి ఉమ, బట్టు రాఘవేందర్, మాజీ కార్పొరేటర్ కనకం సుధ, మాదిగ సంఘం నాయకులు సిద్ధి రాములు, దండు శేఖర్, మందమరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై కాంగ్రెస్ పార్టీ కక్ష కట్టింది

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేస్తోందని.. మరోమారు కాంగ్రెస్ రైతుల పట్ల వ్యతిరేకతను చాటుకుందని మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ తలకిందులు తపస్సు చేసినా రైతుబంధు లబ్దిదారులు కాంగ్రెస్‌కు ఓటు వేయరన్నారు. అందుకే రైతుల మీద కక్ష పెంచుకున్నారని.. రైతుబంధు ఆపాలని అంటున్నారని మండిపడ్డారు. రైతుల జోలికి వస్తే కబర్దార్ అంటూ కాంగ్రెస్‌ను హెచ్చరించారు. రైతుబంధు ఇవ్వొద్దని ఎలక్షన్ కమిషన్‌కు కాంగ్రెస్ లేఖ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ తమని ఆగం చేసిందని కర్ణాటక రైతులు మొత్తుకుంటున్నారన్నారు. మూడు గంటల కరెంట్ చాలని పీసీసీ ప్రెసిడెంట్ అంటున్నారని.. కాంగ్రెస్ రైతుబంధు ఆపాలని కుట్ర చేస్తోందన్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతుబంధు ఇచ్చిన నేత కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. ఇది రైతుల పట్ల కేసీఆర్‌కు ఉన్న కమిట్‌మెంట్ అని అన్నారు. ఈసీకి కాంగ్రెస్ ఇచ్చిన లేఖను వాపస్ తీసుకోవాలని.. తెలంగాణ రైతులకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ కుటుంబ సభ్యులే నా బలం.. బలగం

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గాన్ని మంత్రి ప్రశాంత్ రెడ్డి బంగారు కొండగా మార్చారని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కొనియాడారు. మారుమూల ప్రాంతాలకు సైతం డబుల్ రోడ్లు వేసిన ఘనత ప్రశాంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఇంత మంచి మనసున్న నాయకుడు దొరకడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం గురువారం తాళ్ళరాంపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ..తనకు 31 గ్రామాలతో ఉన్న మండలాన్ని చేయడానికి నాలుగేండ్లు పట్టిందని కానీ, ప్రశాంత్ రెడ్డి ఏడు గ్రామాలతో ఏర్గట్ల మండలాన్ని ఏర్పాటు చేసి, ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రతి పక్షాల డిపాజిట్లు గల్లంతే అని 70 నుంచి 80వేల మెజారిటీతో ప్రశాంత్ రెడ్డి హ్యాట్రిక్ గెలుపు ఖాయమయ్యిందని, కార్యకర్తలు కొంచెం గట్టిగా కష్ట పడితే లక్ష మెజారిటీ తథ్యమన్నారు. కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన ప్రతి గడపకు వెళ్లి ఓటు అడగాలని కార్యకర్తలకు సూచించారు.

## మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిని నేనే

### పీసీసీ కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి వెల్లడి

యాదాద్రి,అక్టోబర్26 : యాదాద్రి జిల్లా నారాయణపురం మండలం దామెరలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఆశావాహులు, పీసీసీ కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ లోకి వచ్చినా.. మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నేనే అంటూ పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి పార్టీలోకి రావడం మంచి పరిణామం.. సీపీఎం, సీపీఐ మద్దతుతో భారీ మెజార్టీతో మునుగోడులో నేను గెలవబోతున్నాను అని ఆయన చెప్పుకొచ్చారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాష్ట్ర నాయకుడు.. రాష్ట్రంలో ఎక్కడ నుంచి పోటీ చేసినా ఆయన గెలిచే అవకాశాలు ఉన్నాయని పీసీసీ కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తనకు చివరి క్షణంలో టికెట్ చేజారింది.. అధిష్టానం సాధారణ ఎన్నికల్లో టికెట్ ఇస్తామని హామీ ఇచ్చారు.. ఆ హామీని నిలబెట్టుకోవాలి అని ఆయన కోరారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దు టికెట్ నాదే, భారీ విజయం నాదే అంటూ చలమల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం నుంచి పోటీ చేయొద్దని కోరినట్లు చలమల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆయన ఈసారి మునుగోడు నియోజకవర్గం వదిలిపెట్టి రాష్ట్రంలో మరోచోట నుంచి పోటీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అయితే, నారాయణపురం మండలం దామెరలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన చలమల్ల కృష్ణారెడ్డి.. రాజగోపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి స్వాగతిస్తున్నాను అని తెలిపారు. క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసుకొని గత 14 నెలలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తున్నానని కార్యకర్తలు అధైర్య పడొద్దని.. టికెట్ తనకే వస్తుందని చలమల కృష్ణారెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

## కుప్వారాలో భారీ ఎన్‌కౌంటర్

### ఐదుగురు లష్కరే ఉగ్రవాదుల హతం

### భారత్ లోకి చొరబడేందుకు ప్రయత్నం

న్యూఢిల్లీ,అక్టోబర్26 : జమ్మూ కాశ్మీర్ లో భద్రతా బలగాలకు భారీ విజయం దక్కింది. పాకిస్తాన్ నుంచి భారత్ లోకి చొరబడేందుకు ప్రయత్నిస్తున్న ఐదుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చాయి. గురువారం రోజున ఉగ్రవాదులు కుప్వారా సెక్టార్ లో నియంత్రణ రేఖ వెంబడి చొరబడేందుకు విఫలయత్నం చేశారు. హతమైన ఐదుగురు ఉగ్రవాదులు నిషేధిత లష్కరే తోయిబా ఉగ్రసంస్థకు చెందిన వారిగా గుర్తించారు. జమ్మూ కాశ్మీర్లోని కుప్వారా జిల్లాలోని మచ్చిల్ వద్ద నియంత్రణ రేఖ(ఎల్ఓసీ) వెంబడి చొరబాటు ప్రయత్నాలను భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతోందని కాశ్మీర్ జోన్ పోలీస్ ఏడీజీపి విజయ్ కుమార్ తెలిపారు. అక్టోబర్ 26న ఇండియన్ ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ పోలీసులు, ఇంటెలిజెన్స్ ఏజె అంతకుముందు బుధవారం శ్రీనగర్ లోని 15 కార్ప్స్ కార్యాలయంలో జమ్మూ కాశ్మీర్ ఉన్నతాధికారులు, భద్రతా సంస్థల సమావేశం జరిగింది. కాశ్మీర్ లో విదేశీ ఉగ్రవాదుల పాత్ర గురించి చర్చించారు. స్థానిక రిక్రూట్మెంట్లు బాగా తగ్గిపోవడంతో విదేశీ ఉగ్రవాదుల సంఖ్య పెరిగిందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది ఇప్పటి వరకు జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో 46 మంది ఉగ్రవాదులను మట్టుబెడితే.. ఇందులో 37 మంది పాకిస్తానీయులు కాగా.. 9 మంది స్థానికులు ఉన్నారు. 33 ఏళ్ల జమ్మూ కాశ్మీర్ తీవ్రవాద చరిత్రలో ఒక ఏడాదిలో స్థానిక ఉగ్రవాదుల కన్నా విదేశీ ఉగ్రవాదులు నాలుగు రెట్లు చనిపోవడం ఇదే మొదటిసారి. ప్రస్తుతం కాశ్మీర్ లోయలో 130 మంది ఉగ్రవాదులు పనిచేస్తున్నారనరి, వీరిలో సగం మంది పాకిస్తాన్ కి చెందిన వారే అని హెూంమంత్రిత్వ శాఖ తెలిపింది.

# రాజకీయాలంటే దివాళాకోరు సవాళ్లేనా

- నేనేం చేశానో దేశమంతా చూసింది
- పదేళ్లకింద తెలంగాణకు నేటికి ఎంతో తేడా
- నా దమ్ము అంతా మీరే..అదేంటో మీరే చూపాలి
- అచ్చంపేట సభలో సిఎం కెసిఆర్ పిలుపు



అచ్చంపేట,అక్టోబర్26 : కొడంగల్‌కు రా.. కొడవలితో రా.. గాంధీ బొమ్మకు వద్దకు రా.. అని సవాళ్లు విసురుతున్నారు. ఇది రాజకీయం అవుతుందా.. దీన్ని రాజకీయం అనుకోవచ్చునా..? అంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీరుపై సీఎం కేసీఆర్ నిప్పులు చెరిగారు. కేసీఆర్ దమ్ము ఏంటో ఇండియా అంతా చూసింది. మీరంతా కేసీఆర్ దమ్ము.. ఈ దమ్ము గట్టిగా బయలెల్లుతే దుమ్ము దుమ్ము లేస్తది. లెవ్వాలి. నవంబర్ 30న దుమ్ము రేగాలి. బ్రహ్మాండమైన భారీ మెజార్టీతో బాలరాజు గెలిచి రావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. అచ్చంపేట నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. పదేండ్ల కింద తెలంగాణ ఎలా ఉండే.. ఇప్పుడు ఎలా ఉందో ఆలోచించాలని ప్రజలకు కేసీఆర్ సూచించారు. కరెంట్, మంచినీళ్లు, సాగునీళు లేవు. వలస బతుకులు, పటాకులు కాలినట్టు మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలుడు. ఆ గోస యాది చేసుకుంటే భయం అయితది. అంత గోస అనుభవించింది తెలంగాణ. 24 గంటల కరెంట్ ఇస్తున్న రాష్ట్రం మనదే. కాంగ్రెసోళ్లు పోయి కర్ణాటకలో నరికారు.. కానీ కరెంట్ ఇవ్వలేదు. కర్ణాటక రైతులు కరెంట్ కోసం ధర్నాలు చేస్తున్నారు. ఇండియా మొత్తంలో ప్రధాని రాష్ట్రంలో కూడా 24 గంటల కరెంట్ లేదు అని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రయాణం జరిగేటటువంటి ఈ పదో ఏడాదిలో మళ్లా ఒక్కసారి ఎన్నికలు వచ్చాయని కేసీఆర్ తెలిపారు. విషయం మొత్తం మీకు తెలుసు. ఎలక్షన్‌లో ఏం జరుగుతదో కూడా మీకు తెలుసు. 24 ఏండ్ల నాడు ఎవరు లేరు. ఇవాళ లేచినోడు లెవ్వనోడు లేచి కేసీఆర్ నీకు దమ్మున్నదా..? కేసీఆర్ దంగల్‌కు రా అని ఒకడు.. నువ్వు గాంధీ బొమ్మ కాడికి రా అని ఒకడు.. అసలు ఇవి సవాళ్లేనా..? ఇది రాజకీయం అవుతుందా..? రాజకీయం అనుకోవచ్చునా..? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఎలక్షన్లు వస్తుంటాయి పోతుంటాయి.. ఎన్నికల్లో ప్రజలు గెలిచే పరిస్థితి రావాలి.. అప్పుడే బతుకులు బాగుపడుతాయి అని కేసీఆర్ అన్నారు. ఉద్యమ సమయంలో ఇవాళ మాట్లాడే సిపాయిలు ఎక్కడ ఉన్నారో తెలియదు. ఊరు, వాడ పక్షిలాగా తిరిగి యావత్ తెలంగాణను ఉద్యమ కెరటంగా తయారు చేస్తే తెలంగాణ వచ్చి బతికిపోయాం. గడ్డకు పడ్డాం. డిండి మీద నుంచి వచ్చాను. చాలా దూరం దుందుభి నది కనబడుతుంది. చెక్ డ్యాంలు కనబడుతున్నాయి. దుమ్ము లేసిపోయిన దుందుభిలో నీళ్లు కనబడు తున్నాయి అని కేసీఆర్ తెలిపారు. పాలమూరులో గంజి కేంద్రాలు, అంబలి కేంద్రాలు వెలిసినప్పుడు ఈ నాయకులు ఎక్కడున్నారు అని కేసీఆర్ ప్రశ్నించారు. గొంతులు ఎండి నీళ్ల కోసం ఐదు కి.మీ. నడిచినప్పుడు, అర్ధరాత్రి కరెంట్ కోసం పోయి చచ్చిన నాడు, ముంబై వలస పోయినప్పుడు ఈ కొడుకులు ఒక్కడన్న ఉన్నాడా. ఎవడన్నా వచ్చిండ్రా.. రేపు వస్తారా. ఎన్నికలు రాగానే ఆగమాగం కావొద్దు. వారి మాటలు వినొద్దు. నేను చెప్పే మాటలను వినండి.. ఆలోచించండి. ఒకప్పుడు నేను పోరాటం చేశాను. ఇప్పుడు మీరు పోరాటం చేయాలి. తెలంగాణ కోసం నేను బయల్దేరినప్పుడు ఎవరికీ నమ్మకం లేదు. పిడికెడు మందిని పెట్టుకుని, పోరాటం చేశాం. నిజాయితీగా, దమ్ము, ధైర్యంతో ముందుకెళ్తే.. విధిలేక తెలంగాణను ఇచ్చారని కేసీఆర్ గుర్తు చేశారు. ఇక రాష్ట్రంలో బీజేపీ ముఖ్యమంత్రులు దిగుతారని కేసీఆర్ అన్నారు. వారి రాష్టాల్లో్ర మంచినీళ్లు, కరెంట్ ఇవ్వలేనోళ్లు వచ్చి ఉపన్యాసాలు చెబుతారు. కానీ కేసీఆర్ దేశానికి ఒక మార్గదర్శనం చూపించారు. ఇండియాలో ఒక్కటే ఒక్క స్టేట్.. ఇంటింటికీ మంచినీళ్లు ఇచ్చేది మనమే. కేసీఆర్ దమ్ము సంగతి ఇండియా అంతా చూసింది. మీరంతా కేసీఆర్ దమ్ము.. ఈ దమ్ము గట్టిగా బయల్లెలుతే దుమ్ము దుమ్ము లేస్తది. లెవ్వాలి. నవంబర్ 30న దుమ్ము రేగాలి. బ్రహ్మాండమైన మెజార్టీతో బాలరాజు గెలిచి రావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

# నల్లగొండ ఫ్లోరైడ్‌ను పట్టించుకోని వారు విమర్శలా

- పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏమిటో మీ కళ్ల ముందుంది
- డబ్బులతో రాజకీయం చేసే వారిని దూరం పెట్టడండి
- ఆగం కాకుండా ఆలోచించి ఓటేయాలి
- మునుగోడు సభలో సిఎం కెసిఆర్ పిలుపు



నల్లగొండ,అక్టోబర్26 : గతంలో ఫ్లోరైడ్‌తో నడుములు వంగిపోతే పట్టించుకోనోడు.. నేడు నన్ను ఛాలెంజ్ చేస్తున్నారంటూ కాంగ్రెస్ తీరుపై సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. ఈ సారి కూడా కోరేది ఏంటంటే.. ఆగమాగమై ఓట్లు వేయొద్దు. ఎవరో ఏదో చెబితే క్యారీ ఫార్వర్డ్ అయిపోవద్దు. మనంగా ఆలోచించి స్వయంగా నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు..నల్లగొండ జిల్లా మునుగోడులో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ.. 'గతంలో మునుగోడులో ఉప ఎన్నిక జరిగితే మీరు తీర్పునిచ్చారు. ఆ సందర్భంగా పార్టీ తరఫున, ప్రభుత్వం తరఫున ఏవైతే హామీలు ఇచ్చామో అవి నెరవేర్చడం జరిగింది. దాదాపు 95శాతం పనులు చేశాం. చండూరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశాం. వందపడకల హాస్పిటల్ నిర్మాణమవుతుంది. మిగతా పనులన్నీ మీ కండ్ల ముందుట ఉన్నాయని తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడు నేను మిమ్మల్ని కోరేది ఒక్కటే. గత ఎన్నికల్లోనూ కోరాను.. ఈ సారి కూడా కోరేది ఏంటంటే.. ఆగమాగమై ఓట్లు వేయొద్దు. ఎవరో ఏదో చెబితే క్యారీ ఫార్వర్డ్ అయిపోవద్దు. మనంగా ఆలోచించి స్వయంగా నిర్ణయాలు తీసుకోవాలి. మునుగోడు కోసం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అంతకుముందున్న కాంగ్రెస్ 50-60 సంవత్సరాలు పరిపాలించినా ఇక్కడ నడుములు వంగిపోయేదాకా.. చచ్చిపోయేదాక చూశారే తప్పా ఫ్లోరైడ్ నివారణ కోసం కృషి చేయలేదు. అటల్ బిహారి వాజ్‌పేయ్ ప్రధానిగా ఉన్న సమయంలో.. ఇక్కడి ఉద్యమకారులు స్వామి అనే పిల్లవాడిని ప్రధాని టేబుల్‌పై కానీ బీఆర్ఎస్ పార్టీ వచ్చాకనే ఫ్లోరైడ్ నీళ్ల గోస ఏ విధంగా పోయిందో మీ అందరికీ తెలుసు. అనేక కార్యక్రమాలు ఏ విధంగా జరుగుతున్నాయో చూస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎవరూ లేరు. పిడికెడు మందిమే ఉన్నాం. ప్రభాకర్‌రెడ్డి ఆ నాటి నుంచి ఈ నాటి వరకు ఉద్యమంలో ఉన్నారు. ఆ నాటి నుంచి ఈనాటి వరకు ఉద్యమంలో నా వెంట ఉన్నారు. మడమ తిప్పకుండా పోరాటం చేస్తున్నారు. ఆ నాడు ఎక్కడెక్కడున్నోళ్లు.. ఎవల బూట్లు మూసినోళ్లు.. ఇవాళ ఛాలెంజ్‌లు చేస్తున్నారని అన్నారు. గవర్నమెంట్ వచ్చి పదేళ్లయిన ఈ సందర్భంలో.. ఎన్నికలు వస్తే 24 ఏళ్ల కిందట పత్తాలేని నాడు.. గొడగొడ ఏడ్చిన నాడు.. పంటలు ఎండిపోయిన నాడు.. ఫ్లోరైడ్‌తో నడుములు వంగిపోయిన నాడు.. పట్టించుకోనోడు.. వాళ్లు ఎక్కడక్కడున్నారో మీకు తెలుసని అన్నారు. ఈ రోజు నన్ను ఛాలెంజ్ చేస్తున్నారు. మీ అందరినీ నేను కోరేది ఒక్కటే. తెలంగాణ ఉద్యమంలో ఎవరు మనతో ఉన్నరు.. ఎవరు లేరో మీకు తెలుసు.. మీరు కళ్లారా చూశారని అన్నారు. అందువల్ల రాజకీయాల్లో ఎవరైతే పనికి మాలిన వాళ్లు ఉంటరో.. డబ్బు మదంతో పని చేసేవారుంటారో.. వాళ్లకు బుద్ధి చెప్పకపోతే ప్రజలు గెలువరు.. ప్రజలు ఓడిపోతరని మనవి చేస్తున్నానన్నారు.

## బీఆర్ఎస్ కు భారీ షాక్..

### నేడు బీజేపీలో చేరనున్న చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

చేవెళ్ల,అక్టోబర్26 : బీఆర్ఎస్ పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుంచి మీతో కలిసి పని చేసే అవకాశం ఇచ్చినందుకు నన్ను మీ కుటుంబంలో ఒక్కడిగా ఆదరించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం లేఖలో పేర్కొన్నారు. కానీ, గత పది సంవత్సరాల నుంచి నాకు పార్టీలో ఎలాంటి ప్రాధాన్యత లేకపోయినప్పటికీ మీ మీద గౌరవంతో ఒక కార్యకర్తగా నేను పార్టీలో కొనసాగుతూ వచ్చాను.. కానీ మీరు చేవెళ్ల అసెంబ్లీ అభ్యర్థి ఎన్నిక చేయడం పట్ల తీసుకున్నటువంటి నిర్ణయం నాకు చాలా బాధ కలిగించింది.. నేను చేవెళ్ల నియోజకవర్గం ప్రజల కోసం వాళ్ళ కోరిక మేరకు అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయదలచుకున్నాను.. కావున పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని అనే విషయాన్ని మీకు తెలియజేసుకుంటున్నాను అంటూ ఆయన చెప్పుకొచ్చారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి కేఎస్ రత్నం రాజీమానా చేయడంతో చేవెళ్ల నియోజకవర్గంలో భారీ రాజకీయ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ప్రధాన పార్టీల మధ్య పోటీ రసవత్తరంగా సాగే ఛాన్స్ కనిపిస్తుంది. ఇక, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జెడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా కేఎస్ రత్నం చేసిన సేవలు బీజేపీకి కలిసొస్తాయని కమలం పార్టీ భావిస్తోంది. అయితే, అధికార పార్టీలోనే కొనసాగిన రత్నం తనకు టికెట్ రాకపోవడంతో పార్టీలోని తన మద్దతుదారులతో టికెట్ ఇవ్వాలని అధిష్టానంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నం చేశాడు.. కానీ, బీఆర్ఎస్ సిట్టింగులకే సీట్లు ఇవ్వడంతో మరోసారి కాలే యాదయ్యకు ఎమ్మెల్యేగా అవకాశం వచ్చింది. దీంతో కాలె యాదయ్యను ఓడించి తీరుతామని కేఎస్ రత్నం బహిరంగంగానే పలుసార్లు ప్రకటించారు. తాజాగా ఆయన కార్యకర్తలతో మాట్లాడిన తర్వాత.. బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వకపోయినా.. తప్పకుండా ఈ సారి చేవెళ్ల నుంచి పోటీలో ఉంటానని చెప్పారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి ఎలాంటి సపోర్ట్ రాకపోవడంతో ఆయన బీజేపీ వైపు మొగ్గు చూపించారు. ఈ పరిణామం బీఆర్ ఎస్‌కు భారీ షాక్ తగిలింది. అధికార పార్టీకి చెందిన నేతలు ఆయనతో పాటే బీజేపీలోకి వెళ్లే అవకాశం ఉండటంతో గులాబీకి ఇబ్బంది తప్ప దని పొలిటికల్ సర్కిల్ లో టాక్ నడుస్తోంది.

# వలసల వనపర్తి..వరిపంటల వనపర్తిగా మారింది





(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్‌లు ఉన్నారు. వనపర్తి కేసీఆర్ నా పక్కన నిలబడి ఉన్నడు కాదా? నీ దమ్ము.. నా దమ్ము ఏంటంటే.. ఏ దమ్ము లేకుండా.. దమ్ము కోల్పోయి.. గంజి కేంద్రాలు, అంబలి కేంద్రాలకు ఆలవాలమైన పాత మహబూబ్‌నగర్ జిల్లా ఆ నాడు వలసపడి, గోసపడి ఎవరో వచ్చి గంజి, అంబలి కేంద్రాలు పెడితే బతకాలని ఒక శాపగ్రస్తమైన జిల్లా. ఆ నాడు పక్షుల్లా తిరుగుతుంటే ఈ నాడు ఉన్న నాయకులు ఎక్కడున్నరో మీకు తెలుసు' అని చెప్పారు.అవాకులు, చెవాకులు.. చిన్న పెద్దంతరం లేకుండా నోటికి వచ్చేది వాగేది ఎవలో.. వాళ్లు ఏం పనిలో ఉన్నరో మీకు తెలుసు. మేం తిరిగిన నాడు.. ధైర్యం లేదు.. మంది లేరు.. నాయకులు లేరు. మంత్రి పదవులు లేవు అయినా పక్షుల్లా రాష్ట్రం నలుమూలల కలియదిగిరి.. జానాన్ని చైతన్యపరిచి.. అద్భుతమైన పాటలు రాసి.. ఇవాళ లేదు కానీ.. నా తమ్ముడు సాయిచంద్, గోరటి వెంకన్నలాంటి కవులు కళాకారులు.. ఎందరో బిడ్డలను ఏకం చేసి తెలంగాణ ఒక్క గొంతై నినదిస్తే అదికూడా 2004లో మన పొత్తుతో గెలిచి.. మన ఆగం చేయాలని చూసి.. 14 సంవత్సరాల తర్వాత నేను చావునోట్లో తలకాయపెట్టి చావునోట్లో ఆమరణ నిరాహార దీక్షకు కూసుకుంటే తెలంగాణ వచ్చింది. ఇవాళ మాట్లాడేది ఎవరో.. ఆ నాడు పోట్లాడింది ఎవరో ఆలోచన చేయాలని కోరుతున్నానన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గతంలో ఎంతో మంది మంత్రులుగా పని చేశారని.. ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకురాలేకపోయారని విమర్శించారు. మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి పట్టుబట్టి.. మొత్తం 5 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందో ప్రజలు గుర్తించాలని సీఎం కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. మొత్తం 119 నియోజకవర్గాల్లో కేసీఆర్‌లు ఉన్నారని అన్నారు. నేను రావాల్సిన అవసరం లేదని అన్నారు. ముస్లింలను కాంగ్రెస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకు లాగానే చూసిందని విమర్శించారు. తెలంగాణ గురుకులాల్లో ఇవాళ వజ్రాల్లాంటి విద్యార్థులు తయారవుతున్నారని.. ఓట్ల కోసం అబద్ధాలు చెప్పబోమని అన్నారు. మళ్లీ గెలిస్తే.. పింఛన్లను దశలవారీగా రూ.5 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. రైతులకు ఏ ప్రభుత్వమైనా డబ్బులు ఎదురిచ్చిందా అని ప్రశ్నించారు. తెలంగాణలోని వాల్మీకిబోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేంద్రాన్ని కోరుతూ.. రాష్ట్ర శాసనసభ రెండుసార్లు తీర్మానం చేసి పంపించిందని ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తు చేశారు. కానీ ఈ మొద్దు ప్రభుత్వం, మోదీ ప్రభుత్వం దాన్ని అక్కడ పెట్టుకుని కూర్చున్నది తప్ప.. చేయడం లేదు. ఈసారి కూడా కచ్చితంగా వాల్మీకి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ పూర్తి స్థాయిలో పోరాటం చేస్తదని కేసీఆర్ హామీ ఇచ్చారు. రైతాంగం, ముస్లిం, దళిత వర్గం ఒకటే ఆలోచించాలి.. ముస్లింలను, దళితులను ఓటు బ్యాంకుగా వాడుకొని పేదవాళ్లను చేసింది ఈ కాంగ్రెస్ పార్టీ కాదా..? అని కేసీఆర్ ప్రశ్నించారు. రూ. 1000తో పెన్షన్లు ప్రారంభించాం. ఆ తర్వాత రూ. 2 వేలు చేసుకున్నాం. అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 5 వేల పెన్షన్ చేస్తామని చెప్పాం. ఒకటేసారి చేస్తామని అబద్ధాలు చెప్పం. ఓట్ల కోసం అడ్డం పొడవు మాట్లాడం. అధికారంలోకి రాగానే రూ. 3 వేలు చేస్తాం. ఆ తర్వాత ఏడాదికి రూ. ఐదువందలు పెంచుకుంటూ రూ. 5 వేలు చేస్తామని కేసీఆర్ తెలిపారు.రైతులకు ఉల్టా ఏ ప్రభుత్వం పైసలు ఇవ్వలేదు.. రైతుబంధు అనే పదాన్ని పుట్టించినవాడే కేసీఆర్ అని సీఎం తెలిపారు. నాకు కూడా వ్యవసాయం ఉంది. వ్యవసాయం బాధలేందో మాకు తెలుసు. రైతులకు ప్రభుత్వ సహకారం ఉండాలని చెప్పి 24 గంటల కరెంట్ ఇస్తున్నాం. రైతుల కరెంట్ బిల్లులను ప్రభుత్వమే భరిస్తుంది. రాయి ఏందో రత్నం ఏందో మీకు తెలుసు. ప్రభుత్వం దగ్గర రైతుల భూముల అధికారం ఉండే. అంటే వీఆర్‌వో, ఆర్ఐ, ఎమ్మార్వో, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, కలెక్టర్, సీసీఎల్ఏ, రెవెన్యూ మంత్రి వద్ద అధికారాలు ఉండే. కానీ ఇవాళ మీ బొటనవేలితో మీ భూమి హక్కు మారుతుంది. ఇంతకుముందు రైతు బతుకు ఘోరంగా ఉండే. ఇవాళ ధరణిని తీసేస్తామని కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతోంది. ధరణి కోసం రెండేండ్లు కష్టపడ్డాం. దయచేసి రైతులు ఆలోచించాలి. ధరణి లేకపోతే కోర్టు కేసులు, హత్యలు జరిగేవి. ధరణి వల్ల సమాజం ప్రశాంతంగాఉంది.ఆలోచించాలి.ఇలాఅనేక విషయాలు మీకండ్లముందు న్నాయి.దళితబంధు పుట్టించిందే కేసీఆర్. దళితులను ఓటు బ్యాం కుగా వాడుకున్నారు.వనపర్తికిపశువైద్యకాలేజీ,బైపాస్‌రోడ్డు, ఇతర సదుపాయాలు కల్పిస్తాం. అవన్నీ జరిగిపోతాయి. జిల్లా కేంద్రమే అయి పోయింది. నీళ్ల నిరంజనుడు కడుపు నిండా నీళ్లు తెచ్చి ఇచ్చారు. గొప్ప పట్టణంగా వనపర్తి వెలుగొందుతోంది. నిరంజన్ రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలి. భారీ మెజార్టీతో గెలిపించాలని కేసీఆర్ విజ్ఞప్తి చేశారు.

## కరీంనగర్ కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణం నాణ్యతగా లేదు

### సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ

కరీంనగర్,అక్టోబర్26 : కరీంనగర్ కేబుల్ బ్రిడ్జ్ పై తారురోడ్డు డ్యామేజీ కావడంతో.. కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణం నాణ్యతపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ, చాడ వెంకట్ రెడ్డిలు కేబుల్ బ్రిడ్జ్ నాణ్యతని పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కేబుల్ బ్రిడ్జ్ తీగల వంతెన పనులు నాణ్యతగా లేవు.. తెలంగాణ రాష్ట్రంలో నాణ్యత లెకుండానే కాంట్రాక్టు పనులు చేస్తున్నారు.. కాంట్రాక్టులకి లాభాలు గడించడానికే పనులు అని ఆయన పేర్కొన్నారు. కేబుల్ బ్రిడ్జ్ దగ్గర నిర్మించిన చెక్ డ్యాం లు వరదలకి కొట్టుకుపోయాయని చాడ వెంకట్ రెడ్డి విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ పార్టీ సొంత ప్రయోజనాలకే కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణం చేశారని ఆయన మండిపడ్డారు.

# రైతుబంధు పాతరేసే కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి : మంత్రి కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్26 : రైతుబంధు పథకానికి పాతరేసే ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని మంత్రి కేటీఆర్ అన్నారు. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలు కట్ చేయడం పక్కా అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అంటేనే రైతు విరోధి అని మరోసారి రుజువైపోయిందన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో రైతుబంధును నిలిపివేయాలంటూ ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా విమర్శించారు. 'ఇంటింటికి మంచినీళ్లు.. 24 గంటల కరెంటు కూడా ఆపెయ్యమంటరేమో?.. అందులో కూడా కేసీఆరే కనిపిస్తడు కదా?. కాంగ్రెస్ అంటేనే రైతు విరోధి అని మరోసారి రుజువైపోయింది. అన్నదాత పాలిట నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అని ఇంకోసారి తేలిపోయింది. పెట్టుబడి సాయాన్ని అడ్డుకునే కపట కాంగ్రెస్ పార్టీ కుట్రను తెలంగాణ రైతులు సహించరు. అన్నదాతల పొట్టకొట్టే.. కుటిల కాంగ్రెస్ కుతంత్రాలను ఎట్టి పరిస్థితుల్లో కూడా తెలంగాణ రైతులు భరించరు. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలు కట్ చేయడం పక్కా. ఇప్పటికే నమ్మి ఓటేసిన పాపానికి కర్ణాటక రైతులను అరిగోస పెడుతున్నరు. తెలంగాణ రైతులకు కడుపునిండా కరెంట్ ఇస్తే ఓర్వలేక మూడు గంటల మోసానికి తెర తీశారు. రైతుబంధు పథకానికి కూడా పాతరేసే ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదు.' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

# సంక్షేమ పథకాలే గెలుపునిస్తాయి : ధాస్యం విజయభాస్కర్



వరంగల్,అక్టోబర్26 : రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ విజయం సాధించబోతున్నదని చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ భట్టుపల్లిలో నిర్వహించే ప్రజా దీవెన సభ ఏర్పాట్లపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక సభలు నిర్వహించి,10 ఏండ్లలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. 80 వేల మందితో ప్రజా దీవెన సభను ఏర్పాటు చేస్తున్నారని, ముచ్చటగా మూడోసారి కూడా కేసీఆర్ సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పథకాల గురించి విమర్శించే అర్హత ప్రతిపక్ష పార్టీలకు లేవన్నారు. అభివృద్ధి పథకాల గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని తెలంగాణ రాష్ట్రం దేశానికే ఒక మోడల్ గా తయారైందన్నారు. దేశ ప్రజలు కేసీఆర్ ను కోరుకుంటున్నారని పేర్కన్నారు. గ్యారంటీ లేని వారంటీ లేని పథకాలతో కాంగ్రెస్ పార్టీ మిగతా రాష్ట్రాల్లో అమలుపరిచే విషయంలో ఫెయిల్ అయిందని విమర్శించారు. అమలుకు సాధ్యం కాని పథకాలతో కాంగ్రెస్ పార్టీ దగా చేస్తుందని మండిపడ్డారు. తనకు అధిక మెజారిటీ ఇచ్చి, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, డిసిసిబి చైర్మన్ మార్నెని, తదితరులు పాల్గొన్నారు.

# నా నలభైఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితులు చూడలేదు : తుమ్మల



ఖమ్మం,అక్టోబర్26 : "నా నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంత అరాచకం చూడలేదు" అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం 8వ డివిజన్‌లో నిర్వహించిన ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమంలో తుమ్మల మాట్లాడుతూ... అధికారాన్ని అడ్డుపెట్టుకొని పోలీసులను ప్రైవేట్ సైన్యంగా మార్చారన్నారు. బెదిరింపులు దౌర్జన్యంతో కాంగ్రెస్ నేతలను భయపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మంలో అరాచక పాలన తరమి కొట్టడానికి కాంగ్రెస్ శ్రేణులు కథం తొక్కాలని పిలుపునిచ్చారు. దేశంలో మత విద్వేషాలు లేకుండా భారత్ జొడో యాత్రతో యావత్ దేశాన్ని ఐక్యం చేసిన రాహుల్ గాంధీ ఆహ్వానంతో కాంగ్రెస్లో చేరినట్లు తెలిపారు. నియంత రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు. కొంత మంది పోలీస్ అధికారులు పరిధి దాటి కాంగ్రెస్ నేతల్ని ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. నెల రోజులు తరువాత అధికారం లేని వారి కోసం అధికారులు తమ జీవితాలు నాశనం చేసుకోవొద్దని సూచించారు. పోలీస్ అధికారులు తమ పద్ధతి మార్చుకోకపోతే ప్రజా తిరుగుబాటు చూస్తారని హెచ్చరించారు. అహంకార పాలనకు పాతరేసి ఖమ్మం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తుమ్మల నాగేశ్వరరావు కోరారు.

# ఆ వార్తలు అన్నీ అబద్ధాలు

## నేను ఏ పార్టీలో చేరడం లేదు : డికె అరుణ



హైదరాబాద్,అక్టోబర్26 : కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు వస్తున్న వార్తలను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై గురువారం డీకే అరుణ్ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలని మైండ్ గేమ్ ఆడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ జాతీయ నాయకత్వం తనను గుర్తించి జాతీయ ఉపాధ్యక్ష పదవి ఇచ్చిందని, మోడీ నాయకత్వంలో పని చేయడానికి అదృష్టం ఉండాలని అన్నారు. కనీసం తన స్పందన తీసుకోకుండా వార్తా కథనాలు రాయడం సరైంది కాదని మండిపడ్డారు. తన రాజకీయ భవిష్యత్‌ను నిర్ణయించాల్సిన హక్కు మీడియాకు ఎవరు ఇచ్చారంటూ కాంగ్రెస్‌లో తన చేరికపై దుష్ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలను ప్రశ్నించారు. తనపై దుష్ప్రచారం చేసిన మీడియా సంస్థలపై పరువు నష్టం దావా వేస్తానని డీకే అరుణ హెచ్చరించారు.

# వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు తథ్యం : తలసాని శ్రీనివాస్‌యాదవ్



హైదరాబాద్,అక్టోబర్26 : వచ్చే శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి విజయం సాధించడం ఖాయమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి తలసానికి ఇంటింటా మంగళ హారతులు పట్టి, శాలువాలతో సత్కరించి సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని స్పష్టం చేశారు. సనత్ నగర్‌ను గతంలో ఎన్నడూ జరుగనంత అభివృద్ధి చేశామన్నారు. మురుగు నీరు, తాగు నీరు సమస్యలు తీర్చామని చెప్పారు. అభివృద్ధికి కేరాఫ్‌గా సనత్ నగర్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దామని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి. మరింత అభివృద్ధి కోసం అత్యధిక మెజార్టీతో తనని గెపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి నుంచి పెరుగుతున్న నిష్క్రమణలు

- రాజగోపాల్ తరవాత మరి కొందరు అంటూ ప్రచారం
- కమలదళంలో కానరాని ఎన్నికల ఉత్సాహం
- జనసేనతో పొత్తు గాడిన పెడుతుందా అన్న అనుమానం





హైదరాబాద్/న్యూఢిల్లీ,అక్టోబరు 26 : బిజెపి నుంచి ఒక్కొక్కరే జారుకుంటున్నారు. పార్టీలో ఎంతో ఉత్సాహంగా చేరారో అంతే కసితో బయటకు వెళ్లిపోతున్నారు. తాజాగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా పార్టీని వీడారు. ఆయన బాటలో మరికొందరు పార్టీని వీడుతారన్న ప్రచారం ఉంది. బిఆర్ఎస్‌కు బిజెపి ప్రత్యామ్నాయం కాదన్న ఒకేఒక్క కారణంతో వీరు పార్టీని వీడుతున్నారు. బిజెపిలో చేరి బిఆర్ఎస్ అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలన్న ఆశతో వచ్చిన వారికి, బిజెపి తీరు అశనిపాతంలా మారింది. బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇతర పార్టీల నుంచి సీనియర్ నేతల వలసలు ఉండేవని గుర్తుచేసుకుంటున్నారు. బండి సంజయ్‌ని పక్కన పెట్టాక.. నిష్క్రమణలు పెరుగుతున్నాయని చెబుతు న్నారు. ఇప్పటికే మాజీ మంత్రి చంద్రశేఖర్, సీనియర్ నేతలు యెన్నం శ్రీనివాసరెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి, సునీల్‌రెడ్డితోపాటు.. పలువురు నేతలు బీజేపీకి 'రాంరాం' చెప్పేశారు. ఇక కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా తన నిష్క్రమణపై స్పష్టతనివ్వగా.. ఆ బాటలోనే విజయ్‌శాంతి కూడా ఉన్నారనే ప్రచారం జరుగు తోంది. ఎన్నికల వేళ నిష్క్రమణలే తప్ప.. చేరికల్లేకపోవడంతో బీజేపీలో సంక్షోభం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఇక పరువు ఎలాగూ పోయింది. అయినా బిజెపి మాత్రం బింకం తగ్గించడం లేదు. జనసేనతో కలసి తెలంగాణలో జట్టుకట్టి పోటీ చేయాలనకుంటోంది. తాజాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల విషయంలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఢిల్లీలో కలిశారు. తెలంగాణలో బీజేపీ - జనసేన పార్టీల పొత్తు, సీట్ల సర్దుబాటుపై వీరు చర్చించారని అంటున్నారు. ఇప్పటికే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ లక్ష్మణ్.. పవన్ కల్యాణ్‌ను కలిసి తెలంగాణలో బీజేపీకి మద్దతివ్వాలని కోరిన సంగతి తెలిసిందే. జనసేనతో పొత్తుతో ముందుకు వెళతామని ఎంపి లక్ష్మణ్ కూడా ఇప్పటికే ప్రకటించారు. అటు తెలంగాణలో పోటీ చేయాలని జనసేన కూడా రెడీగా ఉన్నట్లు ప్రకటించడంతో.. ఇక రెండు పార్టీల మధ్య పొత్తు ఖాయం అనుకోవాల్సిందే. బీజేపీ అధిష్ఠానం నుంచి జనసేన నేత పవన్ కళ్యాణ్ కు పిలుపు రావడంతో హుటాహుటిన ప్రత్యేక విమానంలో పవన్ కళ్యాణ్ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. అమిత్ షా, నడ్డాతో సమావేశం అయ్యారు. ఇకపోతే బిజెపి రెండో జాబితా ఆలస్యానికి కారణం జనసేనతో పొత్తు అని అంటున్నారు. జనసేనతో బీజేపీ సీట్ల పంపకం విషయంలో ఎటూ తేలకపోవడం కూడా బీజేపీ ఆశావహుల్లో ఉత్కంఠను రేపుతోంది. సీట్ల పంపకాలు తేలితే.. అసంతృప్తులు ఇంకా పెరుగుతాయనే ఆందోళన బీజేపీ అగ్రనేతల్లో ఉంది. తెలంగాణలో 20 స్థానాలను తమకు కేటాయించాలని జనసేన కోరినట్లు తెలుస్తోంది. అందులో ఖమ్మం, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి వంటి నియోజకవర్గాల విషయంలో బీజేపీ అధిష్ఠానం సుముఖంగా ఉన్నా.. ఆయా స్థానాల్లో అసంతృప్తులు కొత్త తంటాలను తెచ్చిపెడతారనే ఆందోళనలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం. బిజెపి, జనసేనల పొత్తు కేవలం బిఆర్ఎస్‌కు మేలుచేసేదిగా, కాంగ్రెస్‌ను నిలువరించే చర్య అని, కాంగ్రెస్ గెలుపు ఖాయంతో బిజెపి ఇలాంటి ఎత్తులు వేస్తోందని పిసిసి చీఫ్ రేవంత్ ఆరోపిస్తున్నారు. బిజెపి వారు ఎంతగా బిఆర్ఎస్‌కు మద్దతు తెలిపితే..కాంగ్రెస్ అంత బలంగా మరింత ముందుకు వెళుతుందని అన్నారు. భారత ఎన్నికల చరిత్రలోనే.. అత్యంత ఖరీదైన పోలింగ్‌గా మునుగోడు ఉప ఎన్నిక ఖ్యాతి గడించింది. అక్కడ రాజగోపాల్‌రెడ్డిని రాజీనామా చేయించి పోటీ చేయించడం ద్వారా బిజెపి తలకు బొప్పి కట్టింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలంటే.. బీజేపీ నాయకత్వానికి కొత్త చిక్కులు వచ్చిపడుతున్నాయి. ఒక్కొక్కరే పార్టీని వీడడం ఒకటయితే..కొందరు మాత్రం పెద్దగా పోటీకి ఇష్టపడడం లేదు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసాక చూద్దాంలే అన్న రీతిలో అగ్రనేతలు పోటీకి విముఖత చూపుతున్నారన్న ప్రచారం కూడా ఉంది. తొలిజాబితా పై అసంతృప్తులు పెరుగుతుండడం, పార్టీలోంచి నిష్క్రమణలే తప్ప.. చేరికల్లేకపోవ డం వంటి పరిణామాలు అధిష్ఠానానికి శిరోభారంగా మారుతున్నాయి. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అంబర్‌పేట నుంచి అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉంటారని ప్రచారం జరిగింది. అయితే.. తొలిజాబితాలో ఆయన పేరు లేకపోవడంతో.. లోక్‌సభ ఎన్నికల్లో పోటీకే ఆయన మొగ్గుచూపుతున్నారనే విషయం వెలుగులోకి వచ్చింది. శాసనసభ ఎన్నికల్లో గెలుపోటములను పక్కనపెడితే.. ఇప్పు డు చేసే ఖర్చుకు తోడు.. లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ ఖర్చు తప్పదనే భావనతో వారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాతీర్పు అనుకూలంగా ఉంటే అప్పుడు లోక్‌సభపై దృష్టి పెట్టవచ్చని భావిస్తున్నారు. నిజానికి బండి సంజయ్ కూడా లోక్‌సభకే మొగ్గుచూపి.. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతా తిరిగి ప్రచారం చేయాలని భావించారు.

# బిఆర్ఎస్‌వి నీచమైన రాజకీయాలు



సిద్ధిపేట,అక్టోబర్26 : బీఆర్ఎస్‌ది నీచమైన కల్చర్ అని గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ విరుచుకుపడ్డారు. గురువారం వర్గల్ మండల కేంద్రంలోని శ్రీ విద్యా సరస్వతి ఆలయాన్ని ఈటెల దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన మీటింగులు తాను ఏర్పాటు చేసుకోవాలి.. ప్రచారం చేసుకోవాలి.. కాని ఇతరుల మీటింగులను అడ్డుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇలాంటి నీచమైన పనే హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ ఆచరించిందని తెలిపారు. గజ్వేల్‌లోనూ అదే పని చేస్తున్నదన్నారు. ఇప్పటి వరకు తమకున్న సమాచారం మేరకు గజ్వేల్‌లో తమ మీటింగ్‌కు ప్రజలు రాకుండా బీఆర్ఎస్ అడ్డుకుంటోందని వ్యాఖ్యలు చేశారు. గ్రామాల్లో దావత్‌లు ఇవ్వడం, డబ్బులు ఇస్తామని ప్రలోభాలు పెడుతున్నట్లు తెలుస్తోందన్నారు. ఇవన్నీ కుట్రలు, కుతంత్రాలు హుజురాబాద్‌లో కూడా చేశారని.. మళ్ళీ ఇక్కడ చేస్తున్నారన్నారు. వారి కుట్రలను, ప్రలోభాలను, అడ్డగోలుగా డబ్బుల పంపిణీ అధిగమించి హుజురాబాద్‌లో ఎలాగైతే విజయం సాధించామో అలాగే ఇక్కడా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మన కడుపుకొట్టి, నోరు కొట్టి వేల కోట్లు సంపాదించి, ఆ డబ్బుతో మన ఆత్మగౌరవాన్ని కొనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గజ్వేల్‌లో ప్రయివేటు కంపెనీల కోసం భూములు గుంజుకుని పేదవారి ఉసురు పోసుకున్నారన్నారు. ఇక్కడ జరిగే యుద్ధం మహాభారత కురుక్షేత్రాన్ని తలపించబోతున్నదన్నారు. కౌరవులకు, పాండవులకు జరగబోయే ఈ యుద్ధంలో ధర్మానిదే విజయమని ఈటెల రాజేందర్ చెప్పుకొచ్చారు.

# రైతుబంధు ఆపాలని ఫిర్యాదు చేయడం దుర్మార్గం : మంత్రి జగదీశ్‌రెడ్డి



సూర్యాపేట,అక్టోబర్26 : రైతుబంధును ఆపాలని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గానికి పరాకాష్ట అని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేటలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ రద్దుల పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ చర్యల పై ప్రజలు ఉద్యమించాలన్నారు. కాంగ్రెస్ తీరు ఉచిత విద్యుత్, మిషన్ భగీరథను కూడా ఆపేలా ఉందన్నారు. కేసీఆర్ పథకాలు ఆపాలని కుట్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ మోడల్ పథకాలు ఇతర రాష్ట్రాల ప్రజలు అడుగుతున్నారనే భయం పట్టుకుందన్నారు. కర్ణాటకలో ఏకంగా కరెంట్ కోసం సబ్ స్టేషన్లలో మొసళ్లు వదిలే దుస్థితి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ పద్దుల పార్టీ కాదు రద్దుల పార్టీ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీని ఎదగనీయకుండా చేయాలని కాంగ్రెస్, బీజేపీలు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజల కోసం పనిచేసే పార్టీని ప్రజలు గుర్తించాలి. బీజేపీ పాలనలో పెనం నుంచి పొయ్యిలో పడ్డ చందంగా దేశ ప్రజల పరిస్థితి మారిందన్నారు. ఈసీకి ఫిర్యాదుతో రైతాంగం పట్ల కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ బట్టబయలైందన్నారు. గ్రామాల్లో ఆ పార్టీ అభ్యర్థులను నిలదీయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.

# రైతులు, దళిత వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ : గుత్తా



నల్లగొండ, అక్టోబర్26 : కాంగ్రెస్ పార్టీ రైతులు, దళితుల వ్యతిరేక పార్టీ అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల అభివృద్ధి కోసం వ్యవసాయానికి రైతు బంధు పథకం అమలు చేస్తుంటే వారి అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డ, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాణిక్యం ఠాక్రే ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ నేతలకు వ్యవసాయం అంటే ఏంటో, రైతుల కష్టాలు ఏమిటో అస్సలు తెలియదన్నారు. ఇక దళితుల అభ్యున్నతి కోసం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని దళిత బంధు పథకాన్ని కూడా నిలుపుదల చేయాలని కాంగ్రెస్ నేతలు పిర్యాదు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రైతులు, దళితుల వ్యతిరేక పార్టీ అని స్పష్టంగా అర్థమవుతోందని పేర్కొన్నారు.రైతులకు ఇచ్చే 24 గంటల కరెంట్, మిషన్ భగీరథ నీళ్లని కూడా ఆపేయాలని కాంగ్రెస్ నేతలు ఫిర్యాదులు చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే శ్రీ రామరక్ష అని చెప్పారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చే బూటకపు హామీలను నమ్మి ఆ పార్టీకి ఓట్లు వేస్తే రాష్ట్రం అధోగతిపాలు అవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలకు తగిన బుద్ధి చెప్పాలని గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రజలకు సూచించారు.

# అయ్యో గ్యాస్ ధర ఎక్కువైందా..? : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్ నగర్ ,అక్టోబర్26 : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలకొండలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ గురువారం ఉదయం ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కాలనీలోని ఓ ఇంటికి వెళ్లగా అక్కడ ఆసక్తికరమైన సంఘటన జరిగింది. పాలకొండకు చెందిన తిరుపతమ్మ ఇంటికి వెళ్లగా ఆమె కట్టెల పొయ్యిపై వేడివేడిగా జొన్న రొట్టెలు చేస్తూ కనిపించింది. అయ్యో తిరుపతమ్మ గ్యాస్ ధర ఎక్కువైందని కట్టెల పొయ్యి మీద చేస్తున్నావా.. మోదీ పెంచిన గ్యాస్ ధరను మేం భరించి మీకు భారం తగ్గించనున్నాం. జనవరి నుంచి రూ. 400లకే సిలిండర్ ఇచ్చి మీకు కట్టెల పొయ్యి నుంచి విముక్తి కల్పిస్తామని మంత్రి అన్నారు. మంత్రి కొద్ది సేపు రొట్టెలను పెనంపై కాల్చి సాయం చేశారు. ఉదయమే ఇంటికి వచ్చిన మంత్రికి తిరుపతమ్మ వేడివేడి రొట్టెలు అందించగా.. మంత్రి వాటిని తింటూ ఆమెతో మాట్లాడారు.తాము తెలంగాణ ప్రభుత్వం ద్వారా అనేక పథకాలను లబ్ది పొందామని తిరుపతమ్మ మంత్రికి తెలిపింది. కచ్చితంగా తాము కారు గుర్తుకే ఓటేస్తామని పేర్కొంది. ఒక్క తమ ఇంటికే రైతుబంధు, రైతు రుణమాఫీ, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్ వస్తున్నదని తెలిపింది. 24 గంటల ఉచిత కరెంటు వల్ల సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నామని వివరించింది. 2014కు ముందు ట్యాంకర్?తో నీళ్ళు వచ్చేవని, తాగునీళ్ల కోసం గొడవపడే పరిస్థితి ఉండేదని, బలమున్నోళ్లకే నీళ్లు దొరికేవని వాపోయింది. ఇప్పుడు ఆనాటి కష్టాలన్నీ సమిసిపోయాయని, ఇంటికే నేరుగా నల్లా ద్వారా మంచినీళ్లు వస్తున్నాయని ఎంతో సంతోషంగా జీవిస్తున్నామని పేర్కొంది. సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్ గౌడ్?కు తాము అండగా ఉంటామని తెలిపింది. భవిష్యత్తులోనూ ఊహించని విధంగా అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొని అక్కడి నుంచి ప్రచారానికి బయలుదేరారు.

# చిక్‌బళ్లాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం... 12 మంది మృతి



చిక్‌బళ్లాపూర్,అక్టోబర్26 : కర్ణాటకలోని చిక్‌బళ్లాపూర్ వద్ద ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం ఉదయం చిక్‌బళ్లాపూర్ సమీపంలోవేగంగా దూసుకొచ్చిన కారు అదుపుతప్పిఆగిఉన్న ట్రక్కును ఢీకొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న 12 మంది మృతిచెందారు. సమాచారంఅందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులను ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందినవారిగా గుర్తించారు.గోరంట్ల నుంచి కర్ణాటకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# బిఆర్ఎస్‌కు మరో షాక్

## ఎమ్మెల్సీ కుచుకుల్ల దామోదర్ రెడ్డి పార్టీకి రాజీనామా

హైదరాబాద్,అక్టోబర్26 : బీఆర్ఎస్‌కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు కీలక నేతలు పార్టీని వీడిన విషయం తెలిసిందే. తాజాగా మరో ఎమ్మెల్సీ పార్టీకి షాక్ ఇచ్చారు. ఎమ్మెల్సీ కుచుకుల్ల దామోదర్ రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామ లేఖను సీఎం కేసీఆర్ కు దామోదర్ రెడ్డి పంపించారు. స్థానిక సమస్యలు పట్టించుకోక పోవడం వల్లే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# కాంగ్రెస్ రైతు వ్యతిరేకి అనటానికి ఇంతకంటే నిదర్శనం అవసరం లేదు : నిరంజన్‌రెడ్డి

నిర్మల్,అక్టోబర్26 : రైతుబంధును ఆపాలని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో కాంగ్రెస్ రైతు వ్యతిరేఖ పార్టీ అనిమరోసారి రుజువైందని అటవీ, పర్యావరణ, శాఖ మంత్రిఇంద్రకరణ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తుందని, తెలంగాణ రైతాంగం, తెలంగాణ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలి అని కోరారు. జిల్లాలోని శాస్త్రినగర్‌లో గల క్యాంప్ కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ? ఈసీకి ఫిర్యాదుతో రైతాంగం పట్ల కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ బట్టబయలైందన్నారు. రైతాంగానికి నష్టం చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిలదీయాలని పిలుపునిచ్చారు. రైతుబంధుపై అన్నదాతలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఎప్పటిలాగే ప్రభుత్వం యాసంగి పంట సాయాన్ని నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తుందని తెలిపారు. రైతుబంధును ఆపాలని కాంగ్రెస్ పార్టీ చూడటం సరైందని కాదని వ్యాఖ్యానించారు.



# ఎన్నికల్లో కార్పోరేట్ ఆస్పత్రుల దోపిడీపై చర్చించాలి !

దేశంలో వైద్యం అత్యంత ఖరీదైన సరుకుగా మారింది. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేస్తున్నామని చెబుతున్నా.. ప్రైవేట్ ఆస్పత్రికి పోనిదే ప్రాణం దక్కడం లేదన్న భావన బలపడింది. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తే..ఆరోగ్యశ్రీల పేరుతో కార్పోరేట్ ఆస్పత్రులకు సంతర్పణ తప్పేది. కానీ ఈ తరహా పద్దతిలో పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇటు ఆస్పత్రులను కార్పోరేట్‌కు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని చెబుతూనే..వందలకోట్లు కార్పోరేట్ ఆస్పత్రుల కు తగలేస్తున్నారు. ఇదంతా కేవలం కార్పోరేట్ గద్దలను పోషించడానికి తప్ప మరోటి కాదు. ఎన్నికలు జరుగుతన్న వేళ వైద్యారోగ్యంపై ఎవ్వరూ మాట్లాడడం లేదు. ప్రజలు కూడా ఎక్కడా తమ సమస్యలను ప్రస్తావించడం లేదు. ఆరోగ్యశ్రీలో లిమిట్ పెంచాలన్న ఆలోచనలు తప్ప పేదలకు గ్రామస్థాయికి వైద్యాన్ని తీసుకుని వెళ్లాలన్న ప్రకటనలు ఖచ్చితమైన హామీల రూపంలో రావడం లేదు. విద్య,వైద్యం విషయంలో పాలకులకు దూరదృష్టి లేకుండా పోయింది. కనీసం ఎన్నికల్లో దీనిపై చర్చించాలి. కార్పోరేట్ దోపిడీని ప్రజలే చర్చించాలి. వీటి దోపిడీకి ముకుతాడు వేయగలగాలి. లేకుంటే దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతుంది. దేశంలో ప్రతి సంవత్సరం 29 లక్షల కోట్ల రూపాయల వైద్య వ్యాపారం జరుగుతోంది. ఇందులో తెలుగు రాష్ట్రాల్లో కూడా వేల కోట్ల రూపాయలను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రభుత్వం తగలేస్తున్నది. కార్పోరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సేవలు ప్రజలకు అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ప్రజల జేబులు ఖాళీ కానిదే వైద్యం అందడం లేదు. ఈ క్రమంలో లెక్కలు వేస్తే పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు తమ ఆదాయంలో సుమారు 35నుండి 41శాతం వైద్యం కోసం ఖర్చు చేస్తున్నట్లు గణాంకాలు చెబుతు న్నాయి. విద్యా, వైద్య రంగాల నుండి ప్రభుత్వం తప్పుకోవడం పెరిగేకొద్దీ ప్రజలపై భారాలు మరింతగా పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీ పేరుతో ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులకు వేలకోట్ల రూపాయ లు దోచి పెడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు విద్యా వైద్యం ప్రైవేటీ కరణకే తోడ్పడుతున్నాయి. దీనికితోడు ఎవరైనా కార్పోరేట్ ఆస్పత్రికి వెళ్లి డాక్టర్‌కు చూపించుకోవాల నుకుంటే..కనీసం 25 నుంచి 50 వేల వరకు వివిధ రూపాల్లో పరీక్షల పేరుతో గుంజుతున్నాయి. పేదలు వైద్యం కోసం అప్పుల మీద ఆధారపడుతున్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు పొందడానికి అనుమతి వచ్చే లోపుగానే వివిధ రకాల పరీక్షల పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులు వేల రూపాయలు రోగుల నుండి లాగేస్తున్నారు. తమ ఆదాయం కంటే ఖర్చులు పెరగడం వల్ల పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు తమకున్న చిన్న ఇల్లు, కొద్దిపాటి భూమి, ఇతర ఆస్తులను కోల్పోయి మరింతగా పేదరికంలోకి దిగజారు తున్నారు. మందుల మీద చేసే ఖర్చుల వల్ల దేశంలో 3.4 కోట్ల మంది ప్రజలు దారిద్య్రంలోకి నెట్టబడు తున్నారని అంచనాలు ఉన్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం అంటే ప్రజల మానసిక, శారీరక శ్రమలను కాపాడు కోవడమే. ప్రజలు ఆరోగ్యంగా ఉండడం అంటే... సమజాం ఆరోగ్యంగా ఉందని గుర్తించాలి. అందుకనే ప్రభుత్వాలే ఆసుపత్రుల నిర్వహణ బాధ్యతను స్వీకరించాయి. వైద్య రంగంలో ప్రైవేట్ వైద్యం చాలా కాలం నుండి ఉన్నప్పటికీ అది చాలా తక్కువ మోతాదులో పట్టణాలు లేదా మహానగరాల్లో ఉండేది. ప్రైవేటీకరణ విధానాలే పాలకుల విధానాలుగా మారడంతో ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లకు బీజంపడింది. వీటికి ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడం పెరిగి వైద్యం పెద్ద వ్యాపారంగా మారింది. ఆ తర్వాత ఈ రంగంలోకి గద్దల లాంటి పెద్ద కార్పొరేట్ కంపెనీలు చొరబడ్డాయి. ప్రజలకు ఆరోగ్యాన్ని అందించాలనే స్ఫూర్తి నీరుగారిపోయింది. కార్పోరేట్ హాస్పటల్స్ వ్యాపారం వేగంగా విస్తరించింది. ఈ ఆసుపత్రుల నిర్మాణానికి బ్యాంకు రుణాలు, నిర్వహణ కోసం విద్యుత్ రాయితీలు, నీటి వాడకంపై సబ్సిడీలు, యంత్రాల దిగుమతులకు ప్రత్యేక రాయితీలు కల్పించి వీటిని ప్రభుత్వాలు పెంచి పోషించాయి. ఇవి బతికి బట్టకట్టి బలపడాలంటే ప్రభుత్వ ఆసుపత్రులను చంపేయాలి. అందుకోసం తగినంత సిబ్బందిని నియమించక పోవడం, మందులు, పరికరాలు అందించక పోవడం, నిధులు కోత కోయడం ఒక విధానంగా ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ఇన్ని చేసినా ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకం కొనసాగింది. కారణం అక్కడ ఉచితంగా వైద్యం అందడమే కాక నిపుణులైన వైద్యులు, సిబ్బంది ఉండడం. ప్రైవేట్ రంగం పట్ల వున్న భయం కూడా ఓ కారణంగా చూడాలి. ఈ భయాన్ని పోగొట్టేందుకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉన్నత వైద్యాన్ని ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా పొందడానికి విధానాలను మార్చారు. దీంతో ఇక వారి దోపిడీకి అడ్డూ అదుపులేకుండా పోతోంది. వేలకోట్లను ఎలా ఆదా చేయాలో ఆలోచించని పాలకులు వారికి ఎలా ఈ వేలకోట్లను అందించాలా అన్న దాని నుంచే కార్పోరేట్ వైద్యం కోసం ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను మరింత వేగంగా అమలు చేస్తున్నారు. ఎన్నికలు జరుగుతున్న వేళ ఈ దోపిడీపై చర్చ జరగడం లేదు. ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రభుత్వ సొమ్ము అప్పగించి వాటిని బలోపేతం చేయడం, పలు సేవలను ఈ పథకం ద్వారా ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందడానికి అవకాశం కల్పించడంతో ప్రజలకు కూడా కార్పోరేట్ వైద్యంపై మోజు పెరిగింది. నిజానికి ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేస్తే ఈ సమస్య ఉండేది కాదు. ఈ సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా పొందవచ్చు కాని ఆచరణలో ప్రైవేట్ ఆసుపత్రుల కు రోగులను తరమడానికే ఈ విధానాలు తోడ్పడ్డాయి. అందుకనే జిల్లా, తాలుకా కేంద్రాల్లో పెద్ద పెద్ద ప్రైవేట్ ఆసుపత్రులు వెలుస్తున్నాయి. అన్ని రకాల హంగు ఆర్భాటాలతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసే అవకాశాన్ని పొందుతున్నాయి. ఎన్నికల సమయంలో వైద్యంపై ప్రధానంగా చర్చ జరగాలి. కార్పోరేట్ దోపిడీని ఎక్కడిక్కడ చర్చించాలి. పాలకుల ముందు దీనిని ఎజెండాగా చేయాలి.

# హక్కుల కోసం ఆమరణ నిరాహార దీక్షతో అమరుడైన జతీంద్ర నాథ్



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

### అక్టోబర్ 27...జతీంద్ర నాథ్ దాస్ జయంతి

భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో త్యాగధనులు లక్ష్య సాధన కోసం ఆత్మార్పణం గావించారు. అలాంటి త్యాగ మూర్తులలో అగ్ర భాగాన నిలుస్తాడు జతీంద్ర నాథ్ దాస్. 1929లో 25 ఏళ్ల చిన్న వయస్సులో రాజకీయ ఖైదీల హక్కుల కోసం 63 రోజుల నిరాహార దీక్ష కొనసాగించి ప్రాణ త్యాగం చేసి అమరుడు అయినాడు జతీంద్ర. జతీంద్రనాథ్ దాస్ (27 అక్టోబర్ 1904 %– –% 13 సెప్టెంబర్ 1929) స్ఫూర్తిదాయక స్వాతంత్ర్య సమర యోధుడు, మానవ హక్కుల కార్యకర్త, విప్లవ వీరుడు. కలకత్తాలో 1904 అక్టోబర్ 36న జన్మించాడు. చిన్నవయసు లోనే బెంగాల్లోని అనుశీలన్ సమితి అనే విప్లవ సంస్థ (20వ శతాబ్దపు భారతీయ విప్లవ సంస్థ)లో చేరాడు. భగత్ సింగ్, హిందుస్థాన్ రిపబ్లికన్ సోషలిస్ట్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పనిచేశాడు. 17 ఏళ్ల వయసులో గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. మహాత్మా గాంధీ నడిపిన సహాయ నిరాకరణో ద్యమంలో కూడా పాల్గొన్నాడు.

కలకత్తాలోని విద్యాసాగర్ కాలేజిలో బి.ఎ.చదివే సమయంలో 1925 నవంబరులో రాజకీయ కార్యకలాపాల కారణంగా అరెస్ట్ అయ్యి జైలులో ఉన్నాడు. అక్కడ రాజకీయ ఖైదీలపట్ల చూపుతున్న దురుసు ప్రవర్తనకు నిరసనగా నిరాహారదీక్ష చేపట్టాడు. 20రోజుల నిరాహార దీక్ష తరువాత జైలు సూపరింటెండెంట్ క్షమాపణ కోరడంతో దీక్ష విరమించాడు. దేశంలోని అన్ని ప్రాంతాలనుండి విప్లవ కారులు బాంబుల తయారీకి ఆయన్ను సంప్రదించేవారు. సచీంద్రనాథ్ సన్యాల్ వద్ద బాంబులను తయారు చేయడం నేర్చు కున్నాడు.. భగత్ సింగ్, మరికొందరు విప్లవ వీరులకు బాంబులను తయారు చేశాడు. ఆయన విప్లవ కార్యకలాపాల కారణంగా ఆయనను 1929 జూన్ 14న అరెస్ట్ చేసి లాహోర్ జైలులో పెట్టారు. లాహోర్ జైలులో భారతీయ ఖైదీల పరిస్థితి చాలా దుర్భరంగా ఉండేది. వారు అనేక రోజుల పాటు ఉతకని, మాసిన దుస్తులను ధరించవలసి వచ్చేది. వంటశాలలో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతూ ఆహార పదార్థాలను తినడానికి హానికరంగా మార్చేవి. భారతీయ ఖైదీలకు వార్తా పత్రికలను, వ్రాసుకోవడానికి కాగితాలు ఇచ్చేవారు కాదు. కానీ అదే జైలులో బ్రిటిష్ ఖైదీల పరిస్థితి దీనికి భిన్నంగా పక్షపాతంగా ఉండేది. జతీంద్ర నాథ్ పరిస్థితులను గమనించి యూరోపియన్ ఖైదీలకు సమానంగా భారతీయ ఖైదీలకు సదుపాయాలను కల్పించాలని కోరుతూ కొందరు విప్లవ కారులతో కలిసి ఆమరణ నిరాహార దీక్షను చేపట్టాడు. ఆమరణ నిరాహార దీక్ష 1929 జూలై 13 న ప్రారంభమై 63 రోజులపాటు కొనసాగింది. జైలు అధికారులు బలవంతంగా దీక్షను భగ్నం చేయడానికి ప్రయత్నించారు. చివరకు జైలు కమిటీ ఆయనను బేషరతుగా విడుదల చేయాలని సిఫారసు చేసింది. కానీ ప్రభుత్వం దానిని త్రోసి పుచ్చుతూ బెయిల్ మీద విడుదల కావచ్చని సూచించింది. జతీంద్ర నాథ్ దాస్ భగత్ సింగ్, ఇతర స్వాతంత్ర్య సమరయోధులు కూడా లాహోర్ సెంట్రల్ జైలులో ఈ నిరాహార దీక్ష కొనసాగించారు.



జతీంద్ర దాస్ బ్రిటిష్ అధికారులచే దౌర్జన్యాలు, కష్టాలను ఎదుర్కోవలసి వచ్చింది. ఫలితంగా అనారోగ్యం ఆవహించింది. ఊపిరితిత్తులకు హాని కలిగింది. పక్షవాతం శరీర భాగాలకు వ్యాపించడం ప్రారంభించింది. అయినప్పటికీ ఆయన నిరాహార దీక్ష కొనసాగించాడు. అలా ఆయన 1929, సెప్టెంబరు 13వ తేదీన తుది శ్వాస విడిచాడు. విప్లవ వనిత దుర్గావతి దేవి నేతృత్వంలో ఆయన అంతిమ యాత్ర లాహోర్ నుండి కలకత్తా వరకు రైలులో కొనసాగింది. వేలాది మంది శ్రద్ధాంజలి ఘటించడానికి రైల్వే స్టేషన్లకు తరలి వచ్చారు. హౌరా రైల్వే స్టేషన్‌లో శవపేటికను సుభాష్ చంద్రబోస్ స్వీకరించి శవయాత్రకు నేతృత్వం వహించాడు. కలకత్తాలో రెండు మైళ్ళ పొడుగున ప్రజలు బారులు తీరి ఆయనకు తుది వీడ్కోలు చెప్పారు. జతిన్ దాస్ నిరాహార దీక్ష బ్రిటిష్ పాలకుల అక్రమ నిర్బంధాలపై ప్రతిఘటనలో ఒక కీలక ఘట్టంగా నిలిచింది.

సుభాష్ చంద్రబోస్ ఆ త్యాగశీలిని "భారత దేశపు యువ దధీచి"గా లక్ష్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన పురాతన భారతీయ ఋషిగా అభివర్ణించాడు. 2002లో విడుదలైన "ది లెజెండ్ ఆఫ్ భగత్ సింగ్" సినిమాలో జతిన్ దాస్ పాత్రను అమితాబ్ భట్టాచార్జీ పోషించాడు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

–ఎడిటర్

# చదువుల చెట్టు



శంకరయ్య రోజూ తన పోలానికి వెళ్ళివస్తూ దారిలో కనపడే చెట్లను ఒక్కొక్కటిగా కొట్టేస్తూ ఇంటికి కట్టెలు తెచ్చేవాడు. ఇంట్లో గ్యాస్ పొయ్యి ఉంది కదా ఎందుకు ఈ కట్టెలు కొట్టేయ్యడం అంటే వినడు ఇలా రోజూ అతను తెచ్చే కట్టేలు కాస్త పోలానికి చుట్టు పక్కల ఉన్న చెట్లు ఒక్కొక్కటిగా తగ్గిపోసాగాయి. శంకరయ్య కొడుకు రాము చదువులలో మేటి ఈ ఏడు ప్రతి ఏడులాగా వర్షం పల్లెలో కురవలేదు. భూగర్భ జలాలు ఒక్కొక్కటిగా తగ్గిపోతన్నాయి. పంట సరిగా పండ లేదు దీంతో పోయిన ఏడు పండించిన పంట గింజలనే పెట్టుకు తింటున్నారు. ఒక రోజు శంకరయ్య తన భార్యతో ఇలా ఈఏడు కూడా పంటలు పండకపోతే వచ్చే సంవత్సరం మనం తిండి గింజలు కొనవలసిందే అంటూ బాదపడ్డారు.ఇందంతా గమనిస్తూన్న రాము" నాన్న నువ్వు రోజూ కట్టెల కోసం చెట్లను కొట్ట వద్దు అంటే వింటున్నావా?. దీని వల్ల చూడు ఇప్పుడు మనం తిండి గింజల కొదవ వస్తున్నాయి. ఎప్పుడైనా ఇలా జరిగిందా. చట్లు లేకపోతే వానలు పడవు,భూమిపై ఉన్న సారవంతమైన పోర కొట్టుకుపోతుంది. దీంతో పంటలు సరిగ్గా పండక ఇలా ఇబ్బందులు వస్తాయి" అంటూండగానే"భలే చెప్పావులే పోరా నేను ఒక్కడిని చెట్లు కొట్టడం వల్ల ఇదంతా జరిగిందా"అంటూ ఆశక్యరీఆన్ని వ్యక్తం చేశాడు. "నీ ఒక్కడి వల్లే కాదు నిన్ను చూసి నీదోస్తూ శ్రీను బాబాయ్, వాళ్ళ తమ్ముడు గోవిందు ఇలా ఒకరేమిటి, అందరూ తలా ఒక చెయ్యి వేసి చెట్లు ఎన్ని కనుమరుగయ్యాయో తెలుసా" అంటూ బాధపడ్డారునాన్న నిజం చెప్పాలంటే నేను చదవడానికి కూడా కారణం చెట్టే దానినుండి వచ్చే పేపర్ల వల్ల నేను పుస్తకాలంలో చదువుకుంటున్నాను కాబట్టి నాలాంటి పిల్లలు బాగా చదవాలంటే నువ్వు పది చెట్లను పెంచాలేగానీ తుంచకు అనగానే మరుసటి రోజు పక్క ఊరిలోని నర్సరీకి వెళ్ళి మంచి టేకు మొక్కలు పది తెచ్చి పోలం చుట్టూ పాతి కన్న బిడ్డల వలె పెంచడం ప్రారంభించాడు శంకరయ్య.

**సింగంపల్లి శేష సాయి కుమార్,**
**రాజంపేట, 8639635907**

# తెలంగాణ ఎన్నికల్లో బిజేపి సైంధవ పాత్రేనా?

### కాంగ్రెస్ విజయావకాశాలను బిజేపి దెబ్బతీస్తుందా?



**-సిహెచ్ వి ప్రభాకర్ రావు, సీనియర్ జర్నలిస్ట్**

తెలంగాణలో రాబోయే నవంబర్ రాష్ట్ర అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల్లో అన్నీ ప్రధాన పార్టీలు తమ తమ అభ్యర్థుల కన్నా, పార్టీ అధినేతలకు, పార్టీకే ప్రాధాన్యత ఇస్తూ, ప్రచారం చేసుకొంటున్నారు. ఇక్కడ అభ్యర్థుల స్థాయి రెండవ స్థానానికి దించేసి, అధ్యక్షతరహా పాలనకు నాంది పలుకుతున్నట్లుగా ఉంది. అధికారంలో ఉన్న భారాస పార్టీ తప్ప మరే ఏ పార్టీ కూడా 50, -55 స్థానాలకు మించి అభ్యర్థులను ఇంకా ప్రకటించలేదు.

భారాస ను ఓడించాలనే అకుంఠిత దీక్షతో, ఉత్తర భారతంలోని తమ వైభవాన్ని ఇక్కడా సాధించాలనే తపనతో నిరంతరం కృషి చేస్తుంది. ఇక బిజేపి దక్షిణాన మరో సారి గట్టి పోటీ ఇవ్వడమే కాకుండా, ఉత్తర భారతన ఉన్న పట్టును దక్షిణాన సాధించడానికి తెలంగాణలో తాము పోటీలో ఉండాలనే ప్రయత్నిస్తున్నా, ప్రజలలో కొంత తృణీకర భావన కలిగేట్లుగా, కేంద్ర నాయకత్వమే చేస్తుందని కింది స్థాయి కార్యకర్తలు భావిస్తున్నట్లుగా ఉంది.

### వామపక్షాల, ఇతర పార్టీల జాడ ఏది?

ప్రధాన పార్టీల పరిస్థితికి దీటుగా బిఎస్పీ, ఏం ఐ ఏం, వామ పక్షాలు, చిన్న చిన్న పార్టీలు తమ స్థాయిలో ప్రయత్నిస్తున్నాయి. ఒక నాడు ఎంతోపట్టు ఉన్న వామ పక్షాలు ఈ నాడు ఏదో ఒక పార్టీకి తోక పార్టీగా ఉండాల్సిన దుస్థితిలో ఉన్నాయి. మొన్నటి వరకు భారాస తో ఉన్న వయమ పక్షాలు ఇప్పుడు ఏవో ఒకటి రెండు సీట్లు ఇస్తే చాలు అన్నట్లుగా కాంగ్రెస్ చుట్టూ తిరుగుతున్నాయి. ఇక బిజేపిలో పెద్ద తలకాయలు, సీనియర్లు అనుకొనే ఉద్దఅందులు ఎవరు కూడా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉత్సాహం చూపడం లేదు. కారణాలు వారికే బాగా తెలుసు.

### ఆవినీతిపరులైన రాజకీయనాయకులను బిజేపి కి కనిపించడం లేదా?

తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో బిజేపి తన స్థానం నిలుపుకోవాలని అనుకుంటూనే, ఏం ఐ ఏం - భారాస తో పరోక్ష మైత్రి కొనసాగిస్తూనే, ప్రతిపక్ష పాత్ర పోషించాలనై ఆశిస్తుంది. ఈ మూడు పార్టీల లోపాయికారి ఒప్పందాలాను ప్రజలు ఇప్పుడు స్పష్టంగా గ్రహించారు. నిజానికి కాంగ్రెస్ పార్టీలోని అనైక్యతను మరింత పెంచి, లొసుగులను ఆధారం చేసుకొని, దక్షిణాన ఎదగాలని చేస్తున్న ప్రయత్నాలన్నీ గత ఆరేడు నెలల నుండి రోజు రోజుకు మట్టి కరుస్తున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. తెలంగాణలో ఈడి, సిబిఐ, ఆదాయ పన్ను శాఖలు అప్పుడప్పుడు ఏదో ఆలికిడి చేసినా, మమతా



బేనర్జీని, అఖిలేష్, కేజ్రీవాల, స్టాలిన్ లను, మిత్రపక్షమైన అన్నా డిఎంకె పార్టీ నాయకులను బెదిరించినట్లుగా బెదిరించడం, కేసులు పెట్టాడం, జైళ్లకు పంపడం లేదు. మరి ఇక్కడ ఆ స్థాయి పోటీ దారులు, పెట్టుబడిదారులు,ధైర్యవంతులు లేరనే బిజేపి ధీమా కావచ్చు.

నిజామాబాద్ లో జరిగిన బిజేపి సభలో ప్రధాని నరేంద్ర మోడి, ముఖ్యమంత్రి కెసిఆర్ పై చేసిన ఆరోపణలను ప్రజలు ఏమంత తీవ్రంగా తీసుకోవడం లేదు. గత తొమ్మిదేళ్లుగా భారాస తో మైత్రి బంధాన్ని కొనసాగించిన బిజేపి, ఎన్నికల అసమయంలో నేను ప్రతిపక్షం, భారాస కు వ్యతిరేకం అనే ప్రచారాన్ని ఏమాత్రం నమ్మడం లేదనే చెప్పాలి. ఈ విమర్శలు మరీ కింది స్థాయిలో ఉన్నాయని, ఇదంతా ముందుగా రాసుకొన్న దానికి అనుగుణంగానే ఉందని ప్రజలు భావిస్తున్నారు.



భారాసను ఏకిపారేసి, బిజేపి కి క్షేత్ర స్థాయిలో చాలా పెద్ద ఎత్తున బలం చేకూర్చిన అప్పటి పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ ఆద్వర్యంలో పార్టీ చాలా ఎదిగించి, ఎన్నికల్లో తప్పకుండా అడికారంలోకి వస్తామనే కనీస ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని కార్యకర్తలలో నింపగలిగాడు. కార్యకర్త స్థాయి నుండి ఏం పి గా ఎదిగిన బండి సంజయ్, పార్టీ అధ్యక్షునిగా, పార్టీకి తగిన సేవ చేస్తూ, తననీ స్థాయికి తెచ్చిన పార్టీ తన రుణం తీర్చుకొన్నాడు. రాకెట్ లా దూసుకెళుతున్న బిజేపిని అడ్డుకట్టు వేస్తున్నట్లుగా, బండి సంజయ్ ని అధ్యక్ష పదవి నుండి తొలగించి, మంత్రి పూర్వ అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి ని మళ్ళీ అధ్యక్షులు చేయడంతో, గాలిలో ఎగిరే పత్యంగి దారాన్ని ఒక్క సారిగా తెంపి వేసినట్లుగా, దారి తెన్ను లేని దిశలోకి నెత్తి వేసినట్లుగా మారిపోయింది.

బిజేపి అభ్యర్థులు కాంగ్రెస్ గెలుపు ను అడ్డుకొంటారా?

పరోక్ష మైత్రి ఏమి లేదంటూ, వైరి పక్షంగానే ఎన్నికల్లో భారాస ను ఎదుర్కొంటామని బిజేపి గత నెల రోజులుగా చేస్తున్న ప్రయత్నాలు, ప్రకటనలు అన్నీ ప్రజలను ఏమరపాటుకు గురిచేయడానికే అనే దశలో ప్రజలు చేరుకొన్నారు. ఇప్పుడు బిజేపి ప్రకటించిన అభ్యర్థుల జాబితా చూసినా, మరో రెండు జాబితాలలో ప్రకటించే అభ్యర్థులను ఊహించినా, బిజేపి వేసే ప్రతి అడుగు కాంగ్రెస్ పార్టీకి గుదిబండలా మారవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు.

### బిజేపి బి-టీమ్ ప్రణాళికలు తెలంగాణలో ఫలితమిస్తాయా ?

ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చడం ద్వారా తాను గెలవ లేకున్నా తన ప్రత్యర్థిని ఓడించడంలో బిజేపి తెలంగాణలో విజయం సాధించగలదనే అనుకొంటున్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్ లలో గత ఎన్నికల్లో మైనార్టీ ఓట్లను సమాజ వాది, కాంగ్రెస్, జెడి(యు) లాంటి సెక్యులర్ పార్టీలకు రాకుండా, సైంధవ పాత్రలో మరో పార్టీని నిలబెట్టడంలో బిజేపి అందెవేసిన చేయనే విషయాన్ని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. బీహార్ లో రామ్విలాస్ పాశ్వాన్ పార్టీ లోక్ జనశక్తి పార్టీని జెడి(యు)ఓట్లను గండి కొట్టడానికి, ఏం ఐ ఏం పార్టీని కాంగ్రెస్, లాలూప్రసాద్ ఆర్ జె డి ని దెబ్బతీయడానికి ఎలా ఉపయోగించుక్కవన్నారో అందరికీ తెలిసిందే. ఇక ఉత్తర ప్రదేశ్ లో అధికారంలోకి వస్తుందని అందరూ అనుకొంటున్న సమయంలో, మాయావతిని, ఏం ఐ ఏం ను ఆధారం చేసుకొని, దళిత ఓటర్లను, మైనార్టీలను కాంగ్రెస్, సమాజ వాడి పార్టీల మధ్య చీల్చి, బిజేపి ఎలా నెగ్గిందో అక్కడి ప్రజలకు, పరిశీలకులకు బాగా తెలుసు. అదే ప్రయత్నం పశ్చిమ బెంగాల్ లో చేయబోయినా, అక్కడి ప్రజలు వివేకంతో, ఏం ఐ ఏం పార్టీ ఎన్నికల్లో పాల్గొనకుండా అడ్డుకోగలిగారు. బెంగాల్ లో అధికారంలోకి రాలేకపోయినా 70 కి పైగా సీట్లు గెలిచి, బిజేపి ఒక బలమైన ప్రతిపక్ష పార్టీగా నిలువగాలిగింది. తమిళనాడులో కూడా, మైనార్టీ, దళిత, ద్రావిడ వ్యతిరేక రాజకీయాలు చేస్తూ, అక్కడ తన ఉనికిని చాటుకొనే ప్రయత్నం చేస్తుంది. తెలంగాణలో అధికారం లోకి రాగలమనే నమ్మకంతో ముందుకు పోతున్న కాంగ్రెస్ పార్టీ ని దెబ్బతీయడానికి బిజేపి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడంలో కాంగ్రెస్ చూపే నైపుణ్యం, చాణక్యమే డానికి శ్రీరామ రక్షగా ఉండవచ్చు. కాంగ్రెస్ తన సహజాతమైన తనవారినే ఓడించే లక్షణాన్ని వీడకపోవడం అంటూ జరిగితే, అధి వారికే ఆత్మహత్యా సాదృశ్యం అవుతుందని పరిశీలకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ లో సీనియర్ల సంఖ్య ఎక్కువ. వారి పట్టుకోరకు యువతను అడ్డుకోవడం, అధికారం కోసం ఎంతవారైనా, ఎదుటివారిని మట్టుబెట్టడంలో ఆరితేరిన వారి చాతుర్యమే వారికి శతృవని, అదే వారికి ఆత్మహత్యా సదృశ్యమని, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

? ప్రజల ఆర్థిక, సామాజిక బాగోగులను పట్టించుకోవు. అందుకే స్వేచ్ఛగా జీవించే హక్కును ఇచ్చే, ప్రజాస్వామ్యం వైపు ప్రజలు కదులుతుంటారు. ప్రజాస్వామ్యవాదుల ప్రయత్నాలలో లోపాలు ఉన్నా, ప్రజలు చైతన్యవంతులైన వారు. వారి లక్ష్యాన్ని, గమ్యాన్ని వారే నిర్ణయించుకొంటారు.

prajamantalau daily pages (26-10)F_times of varha main (13-2).qxd 10/27/2023 6:18 AM Page 4



## పొన్నాల లక్ష్మయ్య కు జనగామలో ఘన స్వాగతం



**జనగామ అక్టోబర్ 26 (ప్రజామంటలు):** బిఆర్ఎస్ పార్టీలో చేరి మొదటి సారి జనగామ విచ్చేసిన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యకు పెంబర్తి కాకతీయ తోరణం ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద పార్టీలకు అతితంగ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పొన్నాల ను పెంబర్తి బిఆర్ఎస్ నాయకులు జనగామ నాయకులు అభిమానులు ఘనంగా సన్మానించారు. పెంబర్తి గ్రామంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ%ాా%. నా 40 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో నేను ఏ రాజకీయ కార్యక్రమం మొదలు పెట్టిన పెంబర్తి ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజ చేసి ప్రారంభిస్తానని, నేను ఏ నిర్ణయం తీసుకున్న నాకు తోడుగా ఉండే గ్రామం పెంబర్తి అని ఈ పెంబర్తి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరితో నాకు విడదీయరాని అనుబంధం ఉందని, నాకు స్వాగతం పలకడానికి వచ్చిన గ్రామ ప్రజలందరికీ అభిమానులకి ధన్యవాదాలు తెలిపారు. అక్కడ నుండి జనగామ లోని పొన్నాల కార్యాలయానికి విచ్చేసి ముఖ్య నాయకులతో కార్యకర్తలతో అభిమానులను కలుసుకున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బందికి శిక్షణ, అవగాహన సదస్సు



**జనగామ అక్టోబర్ 26 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోయే వానాకాలం 2023-24 సంవత్సరం, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బందికి శిక్షణ, అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, కేంద్రాలలో ఈ సంవత్సరం ఐరిష్ విధానం ద్వారా నేరుగా రైతు నుండి విక్రయించడం జరుగుతుందన్నారు, అందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రవాణా సదుపాయం ఏర్పాటుచేసి నాలుగు సెక్టార్ల ద్వారా రవాణా చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యాన్ని తనిఖీ చేసి నిబంధనల ప్రకారం టోకెన్లు పంపిణీ చేయాలని అన్నారు. తద్వారా ఏ గ్రేడ్ రకానికి, రూపాయలు 2203/-, సాధారణ రకానికి 2183/-లభిస్తుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు వెంటనే ఓపి ఎంఎస్ లో నమోదు చేయాలన్నారు. నాణ్యమైన గన్నీసంచులను పంపిణీ చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విధులు కేటాయించిన అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి కేంద్రాలను నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ రాజేందర్ రెడ్డి, డీఎస్ఓ రోజా రాణి, డీఏవో వినోద్ కుమార్, డిఎం సివిల్ సప్లై ప్రసాద్, రైస్ మిల్లర్లు, ఏఈఓలు, సిఓలు పాల్గొన్నారు.

# బొడ్రాయి వద్ద అమ్మవారికి బోనాలు..

### మొక్కులు తీర్చుకున్న వందలాది మంది భక్తులు

### పూజల్లో పాల్గొన్న మంత్రి తలసాని

**సనత్ నగర్ అక్టోబర్ 26 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ లోని హమాలీ బస్తీలో నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయి వద్ద బోనాల వేడుకలు గురువారం ఎంతో ఘనంగా జరిగాయి. బస్తీలోని మహిళలు భక్తిశ్రద్ధలతో తమ ఇండ్ల వద్ద నుండి బోనాలను బొడ్రాయి వద్దకు డప్పు చప్పుళ్ళతో తీసుకొచ్చి అమ్మవార్లకు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని నూతన బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించారు. డప్పు చప్పుళ్ళు, పోతురాజుల నృత్యాలతో హమాలీ బస్తీ లో ఎంతో కోలాహలం కనిపించింది. దశాబ్దాల కాలంగా వేచి చూసిన బొడ్రాయి ని ఎట్టకేలకు నెలకొల్పిన శుభసందర్భంగా బస్తీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. బొడ్రాయిని సొంత నిధులతో నిర్మించిన మంత్రి తలసానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వేలాది మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మారావు నగర్ బీఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అద్యక్షుడు వెంకటేషన్ రాజు, బస్తీ నాయకులు సుభాష్, యాదగిరి, సత్యనారాయణ, సురేష్, శెట్ల అంబికా, రజనీష్, కౌసల్య, దుర్గా, అనిత, కుషాల్, రవి, హరిచారి, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల పట్టణం లోని 29 వార్డ్ లో భారత్ రాష్ట్ర సమితి ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన జగిత్యాల ఎంఐఎం అధ్యక్షులు యూనస్ నదీం



## ర్యాండమైజేషన్ ప్రక్రియ మూడు నియోజకవర్గాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయింపు



**జనగామ అక్టోబర్ 26 (ప్రజామంటలు):** జనగామ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆధ్వర్యంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని అన్నారు. ఈ నెల 30,31వ తేదీలలో జనగాం, ఏబీవీ డిగ్రీ కాలేజీ, పాలకుర్తి, సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, స్టేషన్ ఘన్పూర్, విద్యా జ్యోతి డిగ్రీ కాలేజ్, లలో మాస్టర్ ట్రేనర్స్ చే ఎన్నికల సిబ్బంది పిఓ, ఏపిఓలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, ఎన్నికల నోడల్ ఆఫీసర్స్ సిపిఓ ఇస్మాయిల్, డీఈవో రాము, జిల్లా సాంకేతిక వైజ్ఞానిక అధికారి కే. రాంప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి. రవీందర్, ఈడిఎం దుర్గారావు, ఎన్నికల విభాగం తాహసిల్దార్ శ్రీనివాస్, మన్సూర్ అలీ తదితరులు ఉన్నారు.

## నవంబర్ 18న చలో హైదరాబాద్

### మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రాల ఆవిష్కరణ



**జనగామ అక్టోబర్ 26 (ప్రజామంటలు):** ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగలు, ఉపకులాలు ఐక్యంగా ఉద్యమించి మరో అంతిమ యుద్ధానికి సిద్ధం కావాలని, అందులో భాగంగానే నవంబర్ 18న ఛలో హైదరాబాద్ లక్షలాది మందితో మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామని ఈసభను జయప్రదం చేసేందుకు నాయకులు కార్యకర్తలు శ్రమించాలని ఎం. ఎస్.పి జిల్లా నాయకులు సందేన రవీందర్ మాదిగ అన్నారు. లింగాల ఘణపురం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట విశ్వరూప మహాసభ కరపత్రాల ఆవిష్కరించారు. ఎం ఆర్ పి ఎస్ నాయకులు కొంపెల్లి నాగార్జున మాదిగ అధ్యక్షత వహించారు. కృష్ణమాదిగ అడుగులో అడుగై ముందుకు సాగాలని కోరారు.. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి న్యాయం చేయాలని లేకపోతే లక్షలాది మందితో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ మండల కన్వీనర్ గద్దం సోమరాజు, ఎం.ఎస్.పి, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు ప్యాట యాదయ్య మాదిగ, ప్యాట ముత్తయ్య మాదిగ, రాగల్ల రామయ్య, తుడి యాదగిరి, శాపురం నరేశ్ మాదిగ, నల్ల నర్సయ్య మాదిగ, గట్టగల్ల కృష్ణ, గట్టగళ్ళ బంగారి, గ్యార రాం నర్సయ్య, బాకి మహేష్, వేముల నరేశ్, గట్టగల్ల మహేందర్, బర్రె ఎల్లయ్య, రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా జగిత్యాల అసెంబ్లీ అభ్యర్థిగా వి. సత్యనారాయణమూర్తి

**జగిత్యాల అక్టోబర్ 26 (ప్రజామంటలు):** త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో జగిత్యాల నియోజకవర్గం పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా డా: సత్యనారాయణ మూర్తి పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ మాకే ఓటు వేయమని ఒత్తిడి చేయము, గోడలపై రాతలు రాసి ప్రకృతిని నాశనం చేయమని, ప్రచారం పేరుతో జన సమీకరణ కోసం వ్యర్థ ప్రయత్నాలు పిరమిడ్ పార్టీ చేయదని, అదేవిధంగా దొంగచాటుగా డబ్బు ,మధ్యము బిరియాని పాకెట్లను పంచదని ,అనవసరమైన ఆచరణ సాధ్యం కానీ కల్లబొల్లి వాగ్దానాలు చేయదని, ప్రజలను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయమని మంచి ప్రజా ప్రతినిధి ఒకరు మీ బాగు కోరేవారు ఉన్నారు అని గుర్తు చేయడమే పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రచార పంథా అన్నారు. అందరూ అనుకున్నట్లు డబ్బు, మరి ఇతరాల అవసరం లేదని నిరూపించదల్చుకున్నానని దయచేసి నోటాకు ఓటు వేయకండి నేనున్నానని మర్చిపోకండి అని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కళాధర్ రెడ్డి,



జాతీయ ప్రధాన కార్యదర్శి డి. శివప్రసాద్ తదితరులు డాక్టర్ వి. సత్యనారాయణమూర్తి ని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా ఆనంద్ ప్రసాదును ఎన్నుకున్నట్లు తెలియజేసి జగిత్యాల అసెంబ్లీ అభ్యర్థిగా డాక్టర్ సత్యనారాయణ మూర్తికి బీఫామ్ అందజేశారు.

## వెంకిర్యాలలో సీఎం అల్పాహారం ప్రారంభం



**జనగామ అక్టోబర్ 26 (ప్రజామంటలు):** తెలంగాణ ముఖ్యమంత్రి అల్పాహార కార్యక్రమంలోని భాగంగా జనగామ మండలంలోని వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉదయం విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడల రమేష్,గ్రామ పంచాయతీ సెక్రెటరీ దివ్యా రెడ్డి చేతుల మీదుగా గోధుమ రవ్వ ఉప్మా, చెట్నీతో ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించాలని సంకల్పంతో ప్రభుత్వం ఈసారి విద్యార్థుల కోసం సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ఏర్పాటు చేసిన దరిమిలా తెలంగాణలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు విద్యార్థులను బడికి రప్పించడం వారికి తగిన పౌష్టికాహారం, నిరుపేద విద్యార్థుల ఆరోగ్యాన్ని సంరక్షించే దిశగా ఈ పథకాన్ని అమలు చేస్తుందని, పాఠశాల ప్రారంభానికి 45 నిమిషాలకు ముందే అల్పాహారం అందించబడుతుందని, ఇది విద్యార్థులకు అన్ని రకాల పోషకాలతో కూడిన బలవర్ధకమైన అల్పాహారాన్ని మెనూ ప్రకారం ఇచ్చేలా సిద్ధం చేశామని, రక్తహీనతను నివారించడానికి రాగి జావా సాయంత్రం అందజేస్తామని వారంలో ఆరు రోజులు ప్రత్యేకమైన మెనూ సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్లా లలిత, బి. విద్యారాణి, వి. స్రవంతి, కారోబార్ రామగుండం రామ నర్సయ్య,ఆంజనేయులు, అంగన్వాడి ఉపాధ్యాయులు, వంట సిబ్బంది సునిత, రాములమ్మ ఆయాలు లక్ష్మీ, ఎలేంద్ర, జ్ఞానమ్మ పాల్గొన్నారు.



జనగామ పట్టణంలో 16వ వార్డులో గల దళిత మహిళ ఈశ్వరమ్మ కూతురు రేణుక అనే యువతి వివాహం సందర్భంగా పుస్తే మట్టలను అందించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి. పాల్గొన్న 16 వ వార్డ్ ఇంచార్జి బిఆర్ఎస్ పట్టణ నాయకులు ఉడుగుల కిష్టయ్య, కాసర్ల శంకర్, జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాశెట్టి వెంకన్న.



చేర్యాల ప్రాంతంలోని ప్రతి పల్లె, ప్రతి గల్లీని సందర్శిస్తూ, పలు గ్రామాల్లో గురువారం ప్రచారం చేసిన బిఆర్ఎస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన పుట్ట మధు


**మహాదేవపూర్ అక్టోబర్ 26 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ హాజరయ్యారు. అన్నారం, మహాదేవపూర్, బొమ్మ పూర్, సూరారం, బ్రాహ్మణపల్లి, ఎల్కేశ్వరం,



బెంగుళూరు, రాపల్లి కోట గ్రామాలకు చెందిన సుమారు 250 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు అనంతరం మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలు నెరవేర్చరు గాని ఇక్కడ పనులు జరుగుతుంటే అడ్డంకులు చేస్తారని ఆయన అన్నారు 50 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు వాళ్లు ఏం చేశారని ఈ ప్రాంత అడవి గ్రామాలకు చెందిన గిరిజనులు డెలివరీ సమయాల్లో వాగులు దాటలేక ఎంతో మంది చనిపోయారని కనీసం రింగ్ రోడ్డు కూడా వేయించలేదని తెలిపారు అందుకే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ పథకాలు గడపగడపకి కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను అర్థమయ్యేలా ప్రజలకు తెలియజేయాలని అన్నారు రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ నుగెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని, మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీపతి బాపు, పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత, సీనియర్ నాయకులు ఆన్కారి ప్రకాష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీలో చేరిన

## కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎంబారి వీరేష్



**రాయికల్ అక్టోబర్ 26 (ప్రజామంటలు):** మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎంబారి వీరేష్ బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మోతే రోడ్డు లో బిఆర్ఎస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు రత్నాకర్ రావు, మండల కో ఆప్షన్ సభ్యులు, ముఖీద్, ఎంపీటీసీ మోర విజయలక్ష్మి, వెంకటేష్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మహేష్, మండల పార్టీ బిసి సెల్ నాయకులు ఏంబారి వెంకటేష్, రైతు కన్వీనర్ సత్యం, వార్డ్ సభ్యులు ముదం శ్రీను, జహంగిర్ తదితరులు పాల్గొన్నారు.

### కాళోజి నారాయణ్ రావ్ హెల్త్ యూనివర్సిటీలో

## బీఎస్సీ అలైడ్ హెల్త్ సైన్సెస్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు

### అక్టోబర్ 27వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

**హన్మకొండ అక్టోబర్ 26 (ప్రజామంటలు):** జిల్లాలోని కాళోజి నారాయణ్ రావ్ హెల్త్ యూనివర్సిటీలో బీఎస్సీ అలాయిడ్ హెల్త్ సైన్సెస్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు యూనివర్సిటీ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్ల ప్రవేశాలకు బీఎస్సీ అనేస్తేషియా టెక్నాలజీ, బీఎస్సీ ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ, బీఎస్సీ కార్డియాక్ మరియు కార్డియో వాస్క్యులర్ టెక్నాలజీ, బీఎస్సీ రెనాల్ డయాలిసిస్ టెక్నాలజీ, బీఎస్సీ ఆప్టోమెట్రీ, బీఎస్సీ రెస్పిరేటరీ థెరపీ టెక్నాలజీ, బీఎస్సీ న్యూరో సైన్స్ టెక్నాలజీ, బీఎస్సీ క్రిటికల్ కేర్ టెక్నాలజీ, బీఎస్సీ రేడియాలజీ ఇమే జింగ్ టెక్నాలజీ, బీఎస్సీ ఆడియోలజీ స్పీచ్ థెరపీ టెక్నాలజీ, బీఎస్సీ మెడికల్ రికార్డ్స సైన్సెస్, బీఎస్సీ న్యూక్లియర్ మెడిసిన్, బీఎస్సీ రేడియో థెరపీ టెక్నాలజీ మొదలగు కోర్సులకు ఈ నోటిఫికేషన్ ద్వారా ప్రవేశం కలిపించనున్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి నవంబర్ 2 వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని, ధ్రువ పత్రాల పరిశీలన అనంతరం తుది మెరిట్ జాబితాను విడుదల చేస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్ లో చూడాలని తెలిపారు.

prajamantalau daily pages (26-10)F_times of varha main (13-2).qxd 10/27/2023 6:18 AM Page 5



# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం

### టీ. జీవన్ రెడ్డి గెలుపు కొరకు

### టిపిసిసి ఎన్నారై కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా గ్రామగ్రామాన ప్రచారం





**జగిత్యాల అక్టోబర్ 26 (ప్రజామంటలు):** జగిత్యాల నియోజకవర్గం పార్లమెంటు పరిధిలో గ్రామ గ్రామ ప్రచారం చేస్తూ తమ వంతు పాత్ర పోషిస్తున్న ఎన్నారై సెల్ కన్వీనర్ చాంద్ పాషా జగిత్యాల జిల్లా ముద్దుబిడ్డ తాడిపత్రి జీవన్ రెడ్డి గెలుపు కొరకు రాత్రి పగలు కృషి చేస్తూ గల్ఫ్ బాధితుల కుటుంబాలకు కలిసి తమ ఓటు వెయ్యాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని జీవన్ రెడ్డి తో పాటు రాష్ట్రంలో నిజాంబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంక మోగిస్తుందని చాంద్ పాషా అభిప్రాయపడుతూ ప్రజల్లో ఉన్న స్పందన కాంగ్రెస్ పార్టీపై వచ్చిందని కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని వారు అన్నారు రాష్ట్రంలో బిజెపి టీఆర్ఎస్ విఫ్లమైందని ఎన్నారై పాలసీ అమలు చేయడంలో విపులమై గల్ఫ్ బాధితులకు ఇచ్చిన హామీ నేర్వేదిక పోగా ఎన్నారై పాలసీని అమలు చేస్తా అని బిజెపి టిఆర్ఎస్ మారిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పెట్టుకున్న ఎన్నారై చాంద్ పాషా. ఈ సందర్భంలో రాష్ట్ర ఎన్నారై ప్రెసిడెంట్ మాజీ అంబేద్కర్ డాక్టర్ వినోద్ కుమార్ గారి సూచన మేరకు రాష్ట్రంలో ఎన్నారై పాలసీ అమలవుతుందని గల్ఫ్ లో మరణించిన ప్రతి కుటుంబానికి 5,00,000 ఎన్నారై పాలసీ అమలు చేస్తున్నామని ఎన్నారై డిక్లరేషన్ అవుతుందని వారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని డాక్టర్ వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఎన్నారై వారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎన్నారై కన్వీనర్లు కార్యకర్తలు స్వచ్ఛంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని వారు కోరారు సందర్భంలో జగిత్యాల జిల్లా సారంగాపూర్, బీర్పూర్, రాయికల్ మండల్ పాటు గల్ఫ్ కుటుంబాలను చాంద్ పాషా ఇంటింటికి వెళ్లి వారిని ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని వారితో మేనిఫెస్టో గురించి తెలుపుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీని కేసీఆర్ మోసం చేసినందుకు కెసిఆర్ ను ఓడించాలంటే కాంగ్రెస్ పార్టీ గెలిపించి సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని కోరుతున్నాను అన్నారు. జగిత్యాల జిల్లాతో పాటు నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో ప్రతి మండల కేంద్రానికి వెళ్లి పోస్టర్ ఆవిష్కరణ చేస్తూ గ్రామాల్లో ఉన్న గల్ఫ్ కుటుంబాలను చైతన్యవంత పరుస్తూ తమ ఓటు కాంగ్రెస్ పార్టీకి వేసి గెలిపించాలనీ ఎన్నారై పాలసీ అమలు కొరకు కృషి చేయాలని చాంద్ పాషా కోరారు. ఈ సందర్భంలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్చార్జి భాను విచ్చేశారు. వారితో కలిసి మొత్తం పార్లమెంట్ పరిధిలో ఉన్న గ్రామాలు తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని సయ్యద్ ఆవేద అభిప్రాయపడ్డారు.

## ఆదర్శ స్కూల్ 1997-98 ఎస్ఎస్సి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కోరుట్ల అక్టోబర్ 26 (ప్రజామంటలు):** ఆదర్శ విద్యాలయం ఉన్నత పాఠశాల కోరుట్ల కు చెందిన 1997-98 పదవ తరగతి గర్ల్స్ మరియు బాయ్స్ సంయుక్తంగా కోరుట్ల లోని కల్లూరు రోడ్ లో గల శివ సాయి ఫంక్షన్ హాల్ యందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మరియు అధ్యాపకులు తమ మాటలు ,పాటలు ,కవితలు మరియు కథల రూపంలో మరోసారి తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను పూర్వ అనుభవాలను గుర్తు చేసుకున్నారు ఈ సందర్భంగా తమకు విద్య బుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తత్వాది రాజేంద్రప్రసాద్, అక్కినపల్లి వెంకటరమణ, లక్ష్మీ నరసింహ రామకృష్ణ, వడ్లకొండ గంగాధర్, సైఫాదిన్, శ్రీనివాస పోతుగంటి వెంకటేశ్వర్లు సంజీవరాణి మేడం, భారతి మేడం, సరస్వతి మేడం మరియు ఇతర అధ్యాపక బృందం మొత్తంగా దాదాపు 25 మంది ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో ఆదర్శ గర్ల్స్ బాయ్స్ హైస్కూల్ కు చెందిన పూర్వ విద్యార్థులు తోట ఆంజనేయులు, బూరుగు తిరుమల్, దాసరి నరేందర్, హనుమాన్ల సురేష్, ఎండి రఫీ ఉద్దీన్, ఇమ్రాన్, గుజ్జేటి వెంకటేష్ బొమ్మ నరసయ్య, బూరుగు రాధ, బొంగుని సునీత, కస్తూరి స్వప్న మరియు మిగతా విద్యార్థులు దాదాపు 80 మంది అబ్బాయిలు 40 మంది అమ్మాయిలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# హస్తానికి ఓటేస్తే కర్ణాటక గతే

### మోసం కాంగ్రెస్ నైజం

### కరీంనగర్ జిల్లా రైతు బంధు సమితి సభ్యులు, సాంబారి కొమురయ్య



**చిగురుమామిడి అక్టోబర్ 26 ( ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా రైతు బంధు సమితి సభ్యులు సాంబారి కొమురయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ కు కర్నాటక రైతులు షాక్ ఇస్తున్నారని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. కర్నాటకలోని గుల్బర్గా జిల్లాకు చెందిన రైతులు జోగులాంబ గద్వాల్ వద్ద ఈ నిరసనలను ప్రారంభించారు. వారికి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంతో కర్నాటక కాంగ్రెస్ విఫలమైందని అన్నారు. ఉచిత విద్యుత్తు అంశాలను ప్రస్తావిస్తూ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయకుండా ప్రజలను హెచ్చరిస్తూ కర్నాటకకు చెందిన రైతుల బృందం బుధవారం తెలంగాణలోని కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించింది. వారు ఎదుర్కొంటున్న విద్యుత్ కొరతను ఎత్తిచూపుతూ దాదాపు 200 మందికి పైగా రైతులు ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుదని హెచ్చరించారు. నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పోటీ చేస్తున్న నియోజకవర్గం కొడంగల్. ఇక్కడే కాంగ్రెస్ వ్యతిరేకంగా నిరసనలు జరగడం గమనార్హం.ఇటీవల కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కర్నాటకలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు పొరుగు రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి రైతులు గతంలో మహబూబ్‌నగర్ జిల్లాలోకి ప్రవేశించారు. కర్నాటకలోని గుల్బర్గా జిల్లాకు చెందిన రైతులు జోగులాంబ గద్వాల్ వద్ద మంగళవారం నాడు నిరసన చేపట్టారు. బుధవారం కొడంగల్‌కు చేరుకున్న వారు కర్నాటకలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. కరెంటు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని ఆరోపిస్తూ కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోవద్దని రైతులు స్థానికులకు సూచించారని అన్నారు. తెలంగాణలోని రైతులకు 24 గంటల కరెంటు అవసరం లేదనీ, మూడు గంటలపాటు సరఫరా చేస్తే సరిపోతుందని రేవంత్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో కొడంగల్‌లో కర్ణాటక రైతులు చేపట్టిన నిరసనకు ప్రాధాన్యం ఏర్పడిందని అన్నారు.

## అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్లో షీ టీం, ఏహెచ్ టియు టీమ్ లచే విద్యార్థినిలకు అవగాహన




**జగిత్యాల అక్టోబర్ 26 (ప్రజామంటలు):** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్లో జగిత్యాల షీ, ఏహెచ్ టియు టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళలు హక్కులు, రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, 1. సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ఉమెన్, 2. నేచర్ అఫ్ హరాస్మెంట్, 3. హౌ టు అప్రోచ్ షీ టీం, 4. ఉమెన్ ట్రాఫికింగ్, 5. గుడ్ టచ్ అండ్ బాడ్ టచ్, 6. చైల్డ్ మ్యారేజ్, 7. 100 డయల్ 100 ఎమర్జెన్సీ, 8. సైబర్ క్రైమ్. పై అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, యువతులు, విద్యార్థినిలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం నెంబర్ కి 8712670783 సంప్రదించాలని అన్నారు. సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో షీ టీమ్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ. వెంకటేశ్వర్లు, మహిళా కానిస్టేబుల్స్ మంజుల, సౌజన్య, పూజిత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పత్తి రైతులకు గుడ్ న్యూస్

### ములుకనూర్ సొసైటీలో కొనుగోళ్లు షురూ



**భీమదేవరపల్లి అక్టోబర్ 26 (ప్రజామంటలు):** ములుకనూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ కాటన్ జిన్నింగ్ మిల్లు ఆవరణలో బుధవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని సంఘ జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని రైతులకు అందుబాటులో ఉండేలాగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుతం పత్తికి మద్దతు ధర క్వింటాకు రూ. 7,020 గా ఉంది. అయితే పత్తిలో తేమ 8% నుండి 12% ఉండాలన్నారు. వరంగల్ మార్కెట్ ధరకు లోబడి, సభ్యులకు నగదు క్రింద, అప్పుల క్రింద ఖరీదు చేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమములో సంఘ కార్యవర్గ సభ్యుడు కూన కనుకయ్య, సంఘ సభ్యులు మంగ రామచంద్రం, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ములకనూరులో ముమ్మరంగా వాహన తనిఖీలు



**భీమదేవరపల్లి అక్టోబర్ 26 (ప్రజామంటలు) :** రాష్ట్రంలో ఎన్నికల సైరన్ మోగడంతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేస్తున్నారు. మండలంలోని కొత్తపల్లి - గోపాలపూర్ రోడ్డు వద్ద బుధవారం అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ. ప్రయాణికులు అధిక మొత్తంలో నగదును తీసుకు వెళ్లాల్సి వస్తే నగదు పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. లేనియెడల అట్టి నగదును సీజ్ చేస్తామని అన్నారు. ప్రయాణికులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్ పరికి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ఫ్రీ ఐడిఓసి జిల్లాగా మార్చుదాం



**హన్మకొండ అక్టోబర్ 26 (ప్రజామంటలు):** జిల్లాలోని ప్రతీ కార్యాలయంలో ఇక నుంచి ప్లాస్టిక్ నిషేధించి ప్రత్యమ్నాయంగా స్టీల్ ను ఉపయోగించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తెలిపారు. గత కొన్ని రోజులుగా వాడుతున్న మీటింగ్ హాల్లో ప్రతినిధులు ఉపయోగించిన ప్లాస్టిక్ బాటిల్స్ ని వరంగల్ మహానగరపాలక సంస్థ మరియు ఐటీసీ-వావ్, ఈ శ్రీ ఫౌండేషన్ వారికీ అనుసంధానం చేసి నిర్వహిస్తున్న పొడి వనరుల సేకరణ కేంద్రానికి అందచేశారు. ఈ కార్యక్రమం లో డిఆర్ ఓ గణేష్, డిఆర్ డిఓ శ్రీనివాస్, డిపిఓ జగదీష్, సబీమ్ కాన్సల్టెట్స్ సంపత్ కుమార్, ప్రవీణ్, ఐటీసీ-వావ్ ఫీల్డ్ కో ఆర్డినేటర్ పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌కే సాధ్యం

### బీ.ఆర్.ఎస్. ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**సనత్ నగర్ అక్టోబర్ 26 (ప్రజామంటలు):** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమని సనత్ నగర్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్. ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం బన్సీలాల్ పేట డివిజన్ లోని గొల్ల కొమరయ్య కాలనీ, గాంధీ నగర్, బర్కల్ బస్తీ, రామస్వామి కాంపౌండ్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గాంధీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. నాయకులు, కార్యకర్తలు డప్పు చప్పుళ్ళతో ఘన స్వాగతం పలికారు. ప్రచారం సందర్భంగా ఆయనకు ఇంటింట మహిళలు మంగళ హారతులు పట్టి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ అన్న మా ఓట్లు మీకే అంటూ హామీ ఇస్తున్నారు. శ్రీనన్న తప్పక మళ్ళీ మీరే గెలుస్తారని ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది బీ.ఆర్.ఎస్ ప్రభుత్వమేనని, అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు యదావిధిగా కొనసాగుతాయని చెప్పారు. ఈ సారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 400 రూపాయలకే గ్యాస్ సిలెండర్ అందిస్తామని, మరో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తామని తెలిపారు. సనత్ నగర్ నియోజకవర్గం 2014 కు ముందు ఎలా ఉండేది....ఇప్పుడు ఎలా ఉన్నదో కండ్ల ముందు కనిపిస్తుందని, అభివృద్ధి అంటూ జరిగింది అంటే అది తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనేనని చెప్పారు. గతంలో నియోజకవర్గంలో ఎక్కడా సరైన రోడ్లు లేక, రోడ్లపైనే మురుగునీరు ప్రవహించి దుర్భరమైన పరిస్థితులు ఉండేవని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఎంతో అభివృద్ధి చేశామని, ఎక్కడా త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో పేదల కోసం అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఉచితంగా ఇస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్ పేట డివిజన్ లోని బండ మైసమ్మ నగర్, పొట్టి శ్రీరాములు నగర్, సీసీ నగర్ తదితర ప్రాంతాలలో నూతన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిన విషయాన్ని వివరించారు. గతంలో ఇక్కడి నుండి గెలుపొంది గొప్ప గొప్ప పదవులలో ఉన్నవారు కూడా చేయలేని అభివృద్ధి పనులను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాలలో చేశామని అన్నారు. తాను నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ అన్ని సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నానని చెప్పారు. ఎవరు ఊహించని స్థాయిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించిన విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందేనన్నారు. అభివృద్ధిని చూసి మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### రామస్వామి కాంపౌండ్ వాసులకు మంత్రి భరోసా

మీరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్నిటికి నేను మీకు అండగా ఉంటూ వచ్చానని, ఇక ముందు కూడా ఉంటానని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రామస్వామి కాంపౌండ్ లో నివసిస్తున్న బస్తీవాసులకు భరోసా ఇచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడే నివసిస్తున్న మీరు దైర్యంగా ఉండాలని అన్నారు. మీకు ఏ అవసరమొచ్చినా నేను ముందుటా అని చెప్పారు. మీకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మంత్రి వెంట కార్పొరేటర్ హేమలత, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, డివిజన్ బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, నాయకులు ప్రేమ్, అరుణ్ గౌడ్, ఏసూరి మహేష్, లక్ష్మీపతి, శెట్ల అంబికా, రజనీష్, అబ్బాస్, రజాక్, ఫహీం, కే.ఎమ్. కృష్ణ, మనీష్ పాల్గొన్నారు.

### బీజేపీ నుండి బీ.ఆర్.ఎస్ లో చేరికలు

బన్సీలాల్ పేట డివిజన్ లోని గాంధీ నగర్ కు చెందిన పలువురు బీజేపీ పార్టీకి రాజీనామా చేసి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గాంధీ నగర్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం వీరికి మంత్రి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీకి విశేషమైన ప్రజాదరణ పెరిగిపోతుందని, రాష్ట్రంలో తప్పక తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కానున్నదని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ కి చెందిన వెంకన్న, రాదేశ్యామ్, కాలనీకి చెందిన ప్రదీప్, రవి కుమార్, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయమునకు రూ. 50,116 విరాళం



**కొడిమ్యాల అక్టోబర్ 26 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని పునర్నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయానికి కొడిమ్యాల గ్రామానికి కు చెందిన బొమ్మకంటి ఈశ్వర్ – శోభ దంపతుల కూతురు – అల్లుడు కరీంనగర్ వాస్త వ్యులు కొడం సుశీల్ కుమార్ – రమ్య ల కూతురు ఐశ్వర్య, కుమా రుడు కృష్ణ చైతన్య మరియు ముత్తయ్య – యమున ల కుటుంబం రాజ పోష కులుగా 50,116/- రూపా యలను విరాళ ముగా అంద జేశారు. విరాళం అంద చేసిన దాతలకు ఆలయ అర్చకులు నాగ రాజు రమేష్ తీర్థ ప్రసాదాలు అందజేసి మంగళా శాసనాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో దాతలు, నిర్మాణ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఇట్టి విరాళం అందజేసిన దాతల కుటుంబానికి గ్రామ స్థుల తరపున భక్తుల తరపున నిర్మాణ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

## 24 గంటల్లో వాహనాల తనిఖీల్లో రూ. 10,17,000 నగదు,

### 190.25 లీటర్ల లిక్కర్ సీజ్

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల అక్టోబర్ 26 (ప్రజామంటలు):** సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తునామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. గడిచిన 24 గంటలో జిల్లా పరిధిలో వాహనాల తనిఖీల్లో మొత్తం 10,17,000 రూపాయలు, 190.25 లీటర్ల విలువ గల లిక్కర్ సుమారుగా అంచనా విలువ 68,382 రూపాయలు, 72 బ్యాటరీ స్టప్స్ సుమారుగా అంచనా విలువ 1,44,000 రూపాయలు పట్టుకొని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# జనగామలో కొమ్మూరి ప్రచారం

**జనగామ అక్టోబర్ 26 (ప్రజామంటలు):** జనగామ పట్టణ కేంద్రంలో రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ వరకు ఇరువైపులా వ్యాపార వర్తకులతో ఆప్యాయంగా అందరినీ పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఆరు గ్యారెంటీలను ఇస్తుందన్నారు.

### కాంగ్రెస్ గ్యారంటీ కార్డుమహాలక్ష్మి పథకం:

మహిళలకు ప్రతీ నెల 2500, కేవలం 500 కే వంట గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం: ప్రతీ ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి ఏడాదికి 15,000. 12,000 వ్యవసాయ కూలీలకు వరి పంటకు క్వింటాల్ కు 500 బోనస్, గృహ జ్యోతి పథకం ప్రతి కుటుంబానికి ప్రతీ నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్

ఇందిరమ్మ ఇళ్లు పథకం ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం, యువ వికాసం పథకం విద్యార్థులకు ?5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత... వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు నెలకు రూ.4,000 పింఛన్ పేదలకు 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, కంచ రాములు, చరాబుడ్ల దయాకర్ రెడ్డి, పి ఎస్ ఎస్ వడ్ల కొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి జనగామ జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్, మేడ శ్రీనివాస్, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగరబోయిన మల్లేష్, 1వ వార్డు కౌన్సిలర్ రామగళ్ళ అరుణ విజయ్ కుమార్, 9వ వార్డు కౌన్సిలర్ ముస్త్యాల చందర్, 4వ కౌన్సిలర్ మంత్రి శ్రీశైలం ,16వ వార్డు కౌన్సిలర్ గడపాక రాంచందర్, మోటే శ్రీనివాస్ , ఆలేటి సిద్ది రాములు, బోట్ల నర్సింగరావు,పిట్టల సతీష్ ఆకుల లక్ష్మయ్య ,పట్టురి శ్రీనివాస్, బండారు శ్రీనివాస్, శ్రీరాం శ్రీనివాస్ ,జాయ మల్లేష్ వేముల మల్లేష్, కొడెం శ్రీనివాస్ పూజారి రమేష్, యండి ఇస్మాయిల్, బొంతపెల్లి నాగరాజు, బిర్రు సత్యనారాయణ కోట నాయక్, పిక్క బీరప్ప , బోరేల్లి సిద్దులు, ఎనగందుల వెంకటేష్, యండి అషు, బాల్దే శ్రీశైలం, గందమల్ల కమలకర్, ముని బేగం, యండి ఆజారుద్దీన్, ఉల్లేంగు నర్సింహులు, కన్నెబోయినగూడెం మాజీ సర్పంచ్ లక్ష్మి,ఎదునూరి యాదగిరి, కొత్తకొండ యాదగిరి బొలికొండ నరసింహ, బండవరం నరేష్, దాసరి క్రాంతి,ఉల్లేంగుల మధు, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ నాంపల్లి అశోక్, జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర కరుణాకర్, యసారపు పరుశురాములు యండి అలీముద్దీన్, మచ్చ ప్రవీణ్, బాలమైన సంపత్, టి.శేఖర్ లుంబా నాయక్, మోర్త ప్రభాకర్, కొండ కిరణ్, మిద్దపాక భాస్కర్, బత్తిని నిఖిల్, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.





## హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఖేల్ ఖతం

### బిఆర్ఎస్ బిందాస్

### ప్రచారంలో పాల్గొన్న హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జ్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి

### సతీష్ కుమార్ కు అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు



**భీమదేవరపల్లి అక్టోబర్ 26 (ప్రజామంటలు):** ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మొద్దని, గొడవలు పడద్దని హుస్నాబాద్ ఎన్నికల ఇన్చార్జ్ ఇనుగాల పెద్దిరెడ్డి అన్నారు. కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తనకు గతంలో హుజురాబాద్ నియోజకవర్గంలో ఐదు సార్లు పోటీ చేసిన సందర్భంలో ఈ ప్రాంత ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు గుర్తు చేశారు. విడుతలవారీగా సంక్షేమ ఫలితాలు ప్రజలందరికీ అందుతాయని, ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మకుండా బిఆర్ఎస్ కు ఓటేసి గెలిపిస్తే భవిష్యత్తులో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు 100% అందుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు గద్ద సమ్మయ్య, నవాబ్, ఏల్తురి ప్రభాకర్, బీఆర్ఎస్ యువనేత వొడితల ఇంద్రనీల్, కొత్తకొండ, చంటయ్యపల్లి, ధర్మారం, రసూల్ పల్లె, మల్లారం, వీర్లగడ్డ తండాలలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్‌తో చంద్రశేఖర్ రావు

### మహిళలకు అభివాదం చేస్తున్న లక్ష్మణ్ కుమార్, చంద్రశేఖర్రావు

### కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుంది

### కాంగ్రెస్ లో చేరిన గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు







**గొల్లపల్లి అక్టోబర్ 26 (ప్రజామంటలు):** ఈ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ ప్రజా సంక్షేమ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం గొల్లపెల్లి మండలం గోవిందుపల్లి శివారులో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, జిల్లా సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర రావు తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంను పురస్కరించుకొని భారీ బహిరంగా సమావేశం నిర్వహించగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో డిసిసి అధ్యక్షుడు కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో కటారి చంద్రశేఖర రావు వివిధ పార్టీలకు చెందిన సుమారు 800 మంది తన అనుచరులతో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలకు సాధారణంగా ఆహ్వానించారు. మండలంలోని మల్లన్నపేట, వెనుగుమట్ల, ఆత్మకూరు, గ్రామాల ఉప సర్పంచ్లు భేర కిషోర్ ,శేఖర్ గౌడ్, శివరాజం ,ఆత్మకూరు మాజీ ఎంపీటీసీ మందాటి గంగయ్య, మండల కేంద్రానికి చెందిన చెవుల మద్ది హన్మండ్లు ,వినోద్, విక్రమ్, తాడురి సత్యనారాయణ ,పల్లెర్ల వీరేశం, బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరగా, బిజెపి పార్టీ నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు .వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మహిళలతో ఫంక్షన్ హాల్ నిండిపోయింది. కాంగ్రెస్ పార్టీకి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు, కటారి చంద్రశేఖర రావు కు మద్దతుగా చేసిన నినాదాలతో పరిసర ప్రదేశాలు మార్మోగాయి. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓట్ల రూపంలో తగిన బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపాలని, పేదల పాలిట పెన్నిదిగా నిలిచే కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ఓటు వేసి మద్దతు తెలపాలని కోరారు. అనంతరం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... 2009 సంవత్సరం నుంచి పలు మార్లు ఎమ్మెల్యేగా పోటీ చేస్తూ ఓడిపోయినప్పటికీ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో కృషి చేస్తున్నానని, ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు తాండ్ర సురేందర్, సర్పంచులు గంగాధర్, సత్యనారాయణ పద్మవెంకటేశం, రాజ్యలక్ష్మి తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేష్ హరికిరణ్, శ్రీధర్ ఎంపిటిసి లంబ దనవ్వ లక్ష్మణ్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## కోరుట్ల తెదేపా ఎమ్మెల్యే టికెట్ కోసం మానుక ప్రవీణ్ దరఖాస్తు



**కోరుట్ల అక్టోబర్ 26 (ప్రజామంటలు):** ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కోసం తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్. ఈ రోజు కలిసి హైదరాబాద్ పార్టీ ఆఫీసులో మానుక ప్రవీణ్ దరఖాస్తు చేయడం జరిగింది. కోరుట్ల నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలనుండి టిడిపి పార్టీలో సేవ చేసినారు. దీనికి సంబంధించి ఫోటోలు, ఫైళ్లు పార్టీ అధ్యక్షులవారికి అందజేశారు. దేశం నాయకులు జి. రాజా గణేష్, కటకం మహదేవ్, గంగులు, ఎండి రఫీ యుద్దీన్ పాతర్ల విజయ్, ఏనుగందుల శ్రీనివాస్, పోతని సత్యం, మల్లాపూర్ ఎండి సాదుల్లా, మెట్పల్లి జరిపోతుల చందు తదితరులు పాల్గొన్నారు.




జగిత్యాల జిల్లా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా జిల్లా పోలిస్ శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన కార్యక్రమాన్ని నేడు 27-10-2023 ఉదయం 09:00 గంటల నుండి జిల్లా కేంద్రంలో గల విరుపాక్షి గార్డెన్లో నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క రక్తదానం కార్యక్రమంలో అందరూ పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ప్రజలని జిల్లా ఎస్పీ కోరారు.

prajamantalau daily pages (26-10)F_times of varha main (13-2).qxd 10/27/2023 6:18 AM Page 7



## కాంగ్రెస్ ఆరు గ్యారంటీ హామీల కార్డులు

### పంపిణి చేసిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల అక్టోబర్ 26 (ప్రజామంటలు):** తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే ఆరు గ్యారంటీ పథకలకు సంబందించిన కార్డు లను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పంపిణి చేశారు కోరుట్ల మండలం లోని యూసుఫ్ నగర్ గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి పాల్గొన్నారు. అనంతరం కృష్ణారావు మాట్లాడు చు కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పట్ల సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, గ్రామశాఖ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అచ్చ లక్ష్మి ప్రసాద్, సురేష్, లక్ర్పతి బుచ్చన్న, ధనుంజయ్, నర్సయ్య, అఖిలేష్, షాహిద్, రియాజ్, దివాకర్, థ్రిల్స్ రాజేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 26 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వర్ష కొండ గ్రామంలో గంగపుత్ర మత్స్యశాఖ సహకార మహిళ సంఘం వారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మహిళ ఉపాధ్యక్షురాలు దగ్గుల లక్ష్మి, కార్యవర్గ సభ్యులు రామగిరి సునీత, మాన్కల వర్ణ, మాన్కల లత, రామగిరి లక్ష్మి, మంగిలి పెల్లి సంధ్యారాణి, మంగిలి పెల్లి అనురాధ, రామగిరి వనిత, మంగిలి పెల్లి శోభ, రామగిరి రాజలత, మహిళా సంఘ సభ్యులు, గంగపుత్ర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## జగిత్యాల బిఆర్ఎస్ అభ్యర్థి డా. సంజయ్ కుమార్ ఇంటింట ప్రచారం



**జగిత్యాల అక్టోబర్ 26 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలతో కూడిన కరపత్రాన్ని అందరికీ అందజేస్తూ తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఇదిలా ఉండగా ఆయా వార్డుల్లో ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులు భారీ సంఖ్యలో ఉ ండడంతో సంజయ్ కుమార్ కు ఎదురుగా వచ్చి తాము పొందిన లబ్ధిని వివరిస్తూ తాము కారు పార్టీకే ఓటు వేస్తామని చెప్పడం డాక్టర్ సంజయ్ పట్ల వారికున్న అభిమానాన్ని ప్రకటిస్తూ ప్రభుత్వ పథకాలు తమకు అందేలా చూసినందుకు ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ వార్డ్ కౌన్సిలర్ ధర్మరాజు, ఆవారి శివ కేసరి బాబు, భారీ సంఖ్యలో కార్యకర్తలు సంజయ్ వెంట ఇంటింట ప్రచారంలో పాల్గొన్నారు.

## రెండో వివాహం చేసుకోబోతున్న అమలాపాల్

# వరుడు ఎవరో తెలుసా?



అమల పాల్ దక్షిణాదిన బిజీగా వున్న నటీమణుల్లో ఒకరు, సాంఘీక మాధ్యమంలో కూడా పోస్టులు పెడుతూ అభిమానులతో చాలా విషయాలు పంచుకుంటూ వుంటారు. తెలుగులో అల్లు అర్జున్, రామ్ చరణ్ పక్కన నటించిన అమల పాల్ తెలుగు ప్రేక్షకులకి కూడా బాగా పరిచయస్తురాలు. తెలుగులో రామ్ చరణ్ పక్కన నటించిన సినిమా 'నాయక్' అమలా పాల్ కి బ్రేక్ ఇచ్చింది. తెలుగులో తరువాత కొన్ని సినిమాలే మాత్రమే చేశారు అమల పాల్. అలాగే ఒక వెబ్ సిరీస్ 'కుడి ఎడమైనతే' లో కూడా నటించారు ఆమె. దర్శకుడు ఎఎల్ విజయ్ 'దైవ తిరుమగళ్' అనే సినిమాలో, అనుష్క శెట్టితో పాటు అమల పాల్‌ని కూడా తీసుకున్నాడు. అప్పుడే దర్శకుడు విజయ్, అమల ప్రేమలో పడ్డారు. కొన్నేళ్ల తరువాత 2014, జూన్ 12న పెళ్లి కూడా చేసుకున్నారు. అయితే రెండేళ్ల తరువాత ఇద్దరూ విడాకులు తీసుకున్నారు. విజయ్ తల్లిదండ్రులు, అమల పాల్‌ని సినిమాల్లో నటించవద్దు అని ఒక షరతు పెట్టడంతో, అమల అందుకు ఒప్పుకోకపోవటంతో 2017లో విడాకులు తీసుకోవటం జరిగింది అని అప్పట్లో అనుకున్నారు. అమల తరువాత వార్తల్లో ఉంటూ వస్తోంది. అప్పట్లో ఒక ఖరీదైన కారు కొన్నప్పుడు, పన్ను సరిగ్గా కట్టలేదని అమల పాల్‌ను అరెస్టు చేశారు అన్న వార్తలు బాగా వచ్చాయి. అందులో ఎంత నిజం ఉందొ తెలీదు కానీ, ఆ తరువాత ఆ కేసును కొట్టేశారు కూడా. అలాగే వేరే వేరే కారణాల వలన ఆమె వార్తల్లో ఉంటూ వస్తోంది. ఇప్పుడు మళ్ళీ వార్తల్లో వుంది అమల. ఈసారి ఎందుకంటే తన రెండో వివాహం గురించి అమల పాల్ స్వయంగా తన సాంఘీక మాధ్యమంలో షేర్ చేసింది. అయితే అబ్బాయి పేరు మాత్రం జె దేశాయ్ అని అర్థం అవుతోంది, కానీ అతను ఎప్పటి నుండి అమలకి తెలుసు, వీళ్ళ ప్రేమ వ్యవహారం ఎప్పుడు మొదలైంది అనే విషయం మాత్రం తెలియదు అని అంటున్నారు. అమల పాల్ పుట్టినరోజు సందర్భంగా ఒక పబ్ లో దేశాయ్, అమల పాల్‌కి ప్రపోజ్ చెయ్యగా ఆమె 'ఎస్' అని చెప్పింది. ఈ వీడియో ఇప్పుడు సాంఘీక మాధ్యమంలో వైరల్ అవుతోంది. ఈ విషయాన్ని అమల, దేశాయ్ ఇద్దరూ తమ తమ ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేసి అభిమానులతో పంచుకున్నారు. అయితే వివాహం ఎప్పుడు జరగబోయేది ఇంకా తెలియలేదు, కానీ అమల పాల రెండో వివాహం దేశాయ్ అనే అబ్బాయితో మాత్రం జరగబోతోంది అని తెలుస్తోంది. అందరూ ఇప్పుడు ఈ అబ్బాయి ఎవరా అని ఆరా తీస్తున్నారు, గూగుల్ చేస్తున్నారు.

## గ్రాండ్‌గా వెంకటేష్ రెండో కూతురు హవ్యవాహిని నిశ్చితార్థ వేడుకలు



టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ రెండో కూతురు హవ్యవాహిని నిశ్చితార్థ వేడుకలు విజయవాడలో ఘనంగా జరిగాయి. విజయవాడకు చెందిన డాక్టర్ ఫ్యామిలీతో వెంకటేష్ వియ్యం అందుకున్నట్లు తెలుస్తుంది. కాగా.. హవ్యవాహిని నిశ్చితార్థ వేడుకలకు సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇక ఈ వేడుకల్లో మెగాస్టార్ చిరంజీవి, సూపర్‌స్టార్ మహేశ్‌బాబు, నాగ చైతన్య, దగ్గుబాటి రానా, సహా పలువురు రాజకీయ సినీ ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వెంకటేష్‌కు నలుగురు సంతానం. అందులో ముగ్గురు అమ్మాయిలు. చివరిగా కుమారుడు అర్జున్ జన్మించాడు. పెద్ద కుమార్తె ఆశ్రిత వివాహం నాలుగేళ్ల క్రితం 2019లో జరిగింది.

## ఇంతకీ ఆ డైలాగ్ ఎంటి అంటే.. ఐరనే వంచాలా ఏంటి?.

గత పదేండ్లలో తెలుగు ఇండస్ట్రీలోకి దూసుకొచ్చిన బాణం విజయ్ దేవరకొండ. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి స్టార్ హీరో అయిపోయాడు రౌడీ బాయ్. హిట్టు ఫ్లాపులతో పనిలేని ఇమేజ్ సొంతం చేసుకున్నాడు. ఇక రీసెంట్‌గా ఖుషీ ఇచ్చిన జోష్‌తో 'ఫ్యామిలీ స్టార్' అనే సినిమా చేస్తున్నాడు. పరశురామ్ దర్శకత్వంలో వస్తున్న ఈ మూవీలో సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుంది. ఈ టీజర్‌లో విజయ్ చెప్పిన ఒక డైలాగ్ సోషల్ మీడియాలో తెగ ఫేమస్ అవుతుంది. ఇంతకీ ఆ డైలాగ్ ఎంటి అంటే.. ఐరనే వంచాలా ఏంటి?. ఈ టీజర్‌లో 'లైన్లో నిలబడి ఉల్లిపాయలు తేవడాలు, టైమ్‌కి లేచి పిల్లల్ని రెడీ చేసి స్కూల్‌కి పంపించడాలు అనుకున్నావా మగతనం అంటే'.. అని విలన్ ఎగతాళిగా అంటాడు..

## కుమ్మర్ల సంఘం, జనగామ నియోజకవర్గం అధ్యక్షునిగా సుధాకర్



**తరిగొప్పుల అక్టోబరు 26(ప్రజామంటలు):** సామాజిక సేవ రంగంలో చురుకుగా క్రియాశీల పాత్ర పోషిస్తున్న మరియు బొంత గట్టు నాగారం గ్రామ ఉప సర్పంచ్ అనంతరం సుధాకర్ సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం రాష్ట్ర కమిటీలో వారిని జనగామ నియోజకవర్గం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయరపు ఉపేందర్, నర్మెట్ట మండలం బిఆర్ఎస్ నాయకులు కొన్ని చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## 19 లీటర్ల గుడుంబా పట్టివేత



**తరిగొప్పుల అక్టోబరు 26 (ప్రజామంటలు) :** మండలంలోని వాచ్యతండా గ్రామంలో వెంకట్ తండాలో నిషేధించిన గుడుంబాను గురించి విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ ఐ డి నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిందితుల నుండి 19 లీటర్ల గుడుంబాను పట్టుకున్నామని తెలిపారు. పట్టుబడిన వారి పేర్లు ముదవత్ ఇస్రా, ముడవత్ సేవుల మరియు ముడావత్ బోజ్యా విరి గ్రామం గండిపల్లి గుడుంబా ప్యాకెట్లను సరఫరా చేశారు. మరియు ముడావత్ బోజ్యా పే కేసు నమోదు చేయబడిందని తెలిపారు.

## చాలా ఏళ్ల తరువాత ఇండియా ప్రియాంక చోప్రా



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఇండియాలో పరిచయం అక్కర్లేని పేరు ఇది. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌లలో ఒకరైన ప్రియాంక.. ప్రస్తుతం హాలీవుడ్‌లో బిజీబిజీగా గడుపుతోంది. ఇక హాలీవుడ్ సింగర్ నిక్ జొనాస్‌తో పెండ్లి తర్వాత లాస్‌ఏంజెల్స్‌లో స్థిరపడిన ఆమె అప్పుడప్పుడు ఇండియాకి వచ్చి వెళ్తుంటారు. అయితే ప్రియాంక చోప్రా ఈ మధ్య ఇండియా వచ్చి చాలా రోజులు అవుతుంది. రీసెంట్‌గా తన కజిన్ పరిణీతి చోప్రా వివాహానికి కూడా ప్రియాంక హాజరు కాలేదు. ఇదిలా ఉంటే.. తాను ఇండియా వస్తున్నట్లు అభిమానులకు సాలిడ్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో తెలుపుతూ ఇక ఆగలేను.. 'వన్ మినిట్ హోగయా ముంబై' అంటూ ప్రియాంక చోప్రా రాసుకోచ్చింది. దీనితో పాటు పాస్‌పోర్ట్‌ను ఫోటో తీసి పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. అక్టోబర్ 27 నుంచి ముంబైలో జియో మామి ఫిల్మ్ ఫెస్టివల్ జరుగనున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఫెస్టివల్‌కు ప్రియాంక చోప్రా అధ్యక్షత వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఇందులో భాగంగానే ప్రియాంక ఇండియాకు వస్తున్నట్లు తెలుస్తుంది. ప్రియాంక చోప్రా 2012లో 'ఇన్ మై సిటీ'తో హాలీవుడ్ సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టింది. ఈ పాట హిట్టవ్వడంతో ప్రియాంకకు ప్రశంసలు వెల్లువెత్తాయి. ఆ తర్వాత వరుసగా అవకాశాలు క్యూ కట్టాయి. 2013లో అమెరికన్ రాపర్ పిట్‌బుల్‌తో కలిసి 'ఎక్సోటిక్', 2014లో 'ఐకాంట్ మేక్ యు లవ్ మి' అనే పాటలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక 2015లో వచ్చిన హాలీవుడ్ టీవీ సిరీస్ క్వాంటికోతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. అదే సమయంలో వయసులో తనకంటే పదేండ్లు చిన్నవాడైన ప్రముఖ పాప్ సింగర్ నిక్ జొనాస్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ప్రేమకు దారి తీయడంతో కొన్నేళ్ల డేటింగ్ అనంతరం కుటుంబ సభ్యుల అంగీకారంతో 2018లో ఈ జంట ఒక్కటయ్యారు. అనంతరం 2022 ఏడాదిలో సరోగసి ద్వారా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. వివాహమైన తర్వాత నుంచి ఆమె తన భర్త నిక్‌తో కలిసి లాస్‌ఏంజెల్స్‌లోనే ఉంటోంది.

## నిండు మనస్సుతో క్షమాపణలు అడుగుతున్నా : సుమ

యాంకర్ సుమ ఈ పేరు తెలియని వారు ఉండరు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకూ సుమ ఎవరు..? అని అడగ్గా టక్కున చెప్పేస్తారు. సుమ కేరళ కుట్టి అయినప్పటికీ తెలుగులో గడగడా మాట్లాడుతూ.. ప్రేక్షకుల్ని కట్టిపడేస్తుంటుంది. ఏ సినిమా ఈవెంట్, షో అయినా వ్యాఖ్యాతగా సుమ ఉండాల్సిందే. కొందరు దర్శక నిర్మాతలు సుమ డేట్స్ కోసం తమ ఈవెంట్స్‌ను కూడా పోస్ట్ పోన్ చేసుకుంటుంటారు. అంతటి గుర్తింపు తెచ్చుకున్న సుమ.. తాజాగా మీడియాను క్షమాపణలు కోరింది. పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా తెరకెక్కుతున్న సినిమా 'ఆదికేశవ'. ఈ సినిమాలోని 'లీలమ్మో' పాట విడుదల వేడుకను చిత్ర బృందం హైదాబాద్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ ఈవెంట్‌కు సుమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com